# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT
9948686969
9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 గురువారం 23 జనవరి 2025

Digital Edition




## తెలంగాణకు భారీ ఒప్పందం.. దావోస్ వేదికపై కొత్త రికార్డు..

ప్రజా గొంతుక డెస్క్ దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై తెలంగాణ మరో కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఎన్నడూ లేనంత భారీ పెట్టుబడులను సమీకరించింది. దేశంలో ఇంధన రంగంలో పేరొందిన సంస్థ సన్ పెట్రో కెమికల్స్ రాష్ట్రంలో రూ.45500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది.రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై (ఎంవోయూ) సంతకం చేసింది.నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పనుంది.ఈ మూడు ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3400 మెగావాట్లు. వీటికి 5440 మెగావాట్ల సామర్థ్యముండే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది.ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7000 ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటివరకు దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే కావటం విశేషం.

# ప్రతి ఒక్కరికీ 6 కిలోల సన్నబియ్యం

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా సాగుతుందని పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.ఇవాళ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుం టలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ రేషన్ కార్డుల్లో పేరున్న ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నామని చెప్పారు. రాష్ట్రంలో విప్లవాత్మ కమైన మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగు ముందుకు వేసిందని అన్నారు. ఎంతమందికి అర్హత ఉంటే అంతమందికీ రేషన్ కార్డులు అంది స్తామని తెలిపారు.పెళ్లయిన వారికి విడిగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల మార్పు చేర్పులు అన్ని పూర్తి చేస్తామని అన్నారు. ప్రభుత్వం 40 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తుందని అన్నారు. అందరికీ రేషన్ కార్డు అందిన తర్వాత ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. అర్హత ఉన్న వాళ్లందరికీ ఇల్లు కట్టించే ప్రక్రియ చేపట్టామని, ఇండ్ల మంజూరు జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు.



## అల్లు అర్జున్ అరెస్ట్‌పై మరోసారి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి



ప్రజా గొంతుక డెస్క్ 'పుష్ప2' విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టయి ఆ తర్వాత బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందేతాజాగా దావోస్ పర్యటనలో ఉన్న ఆయన ఆంగ్ల మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు రేవంత్ రెడ్డి మరోసారి స్పందించారు.తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ నేరుగా బాధ్యుడు కాదు కదా అని ప్రశ్నించగా.. "రెండు రోజుల ముందు అనుమతి కోసం వస్తే.. పోలీసులు నిరాకరించారు. అయినా థియేటర్ వద్దకు అల్లు అర్జున్ వచ్చారు. ఈ క్రమంలో భారీగా అభిమానులు తరలిరావడంతో ఆయనతో వచ్చిన సెక్యూరిటీ సిబ్బంది అక్కడున్న వారిని తోసేశారు. ఆ తొక్కిసలాటలో ఒకరు చనిపోయారు. ఒక మనిషి చనిపోవడమన్నది ఆయన చేతుల్లో లేకపోవచ్చు. ఒక మహిళ చనిపోతే, 10-12 రోజులు బాధిత కుటుంబాన్ని పట్టించుకోలేదు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోయింది" అని అన్నారు.

## ఐటీ దాడులపై స్పందించిన నిర్మాత దిల్‌రాజు



ప్రజా గొంతుక డెస్క్ తెలుగు సినీ ఇండస్ట్రీ పలువురు ప్రముఖులపై ఐటీ దాడులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా తెలంగాణ ఎఫ్డిసి చైర్మన్ దిల్‌రాజు, మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యేర్నేని, యలమంచిలి రవిశంకర్ కార్యాలయాలపై ఐటీ దాడులు చేసింది.అయితే దిల్ రాజు గేమ్ ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించారు. మైత్రీ మూవీ మేకర్స్ పుష్ప-2 చిత్రానికి నిర్మాతలు. ఈ చిత్రాలు సూపర్ హిట్ సాధించడం.. వసూలు చేసిన కలెక్షన్లకుఐటీచెల్లించకపోవడంతోనే రైడింగ్ జరిగిందని వార్తలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే తాజాగా తెలంగాణఎఫ్ డి సిచైర్మన్ దిల్‌రాజు స్పందించారు. "ఐటీ దాడులు నా ఒక్కడి ఇంటిపైనే కాదు.. ఇండస్ట్రీలో అందరి మీద జరుగుతున్నాయి. హైదరాబాద్ లోని తన ఇళ్లు, కార్యాలయాలపై ఐటీ దాడులు జరిగాయి. అలాగే పలు సంస్థల కార్యాలయాలపై ఐటీ తనిఖీలు చేపడుతోంది.




## జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు

ప్రజా గొంతుక డెస్క్ జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు లభించింది. జనసేన పార్టీకి చెందిన గాజు గ్లాసు గుర్తును ఈసీ రిజర్వ్ చేసింది. ఈ మేరకు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ఈసీ లేఖ రాసింది.దీంతో ఎన్నికల కమిషన్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు ఎన్నికల సంఘం లేఖ పంపింది. దీంతో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితాలో జనసేనకు చోటు లభించినట్లయ్యింది.ఏపీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు పోటీ చేశారు. దీంతో జనసేన వంద శాతం ఫలితాలను నమోదు చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. ఇందులో ప్రస్తుతం జనసేన అధినేన అధినేత పవన్ కల్యాన్ డిప్యూటీ ముఖ్యమంత్రిగా ఉన్నారు.

## అర్హులందరికీ పథకాలు...

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో ఈ నెల 26 నుంచి నాలుగు పథకాలను ప్రారంభిస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు జరుగుతున్నాయి.గ్రామ సభల అనంతరం జనవరి 26 నుంచి అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. అలాగే గ్రామ సభల్లో చేసినా పేరు రాలేదని అభద్రతకు గురికావొద్దన్నా ఆయన, రేషన్ కార్డులు రాని వారు మళ్లీ అప్లికేషన్ పెట్టుకోవాలని సూచించారు. గ్రామ సభల వద్ద ప్రతిపక్షాలు ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని, కొందరు కావాలనే ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే వివిధ పథకాలకు అప్లికేషన్ చేసుకున్న అర్హులందరికీ ఇళ్లు ఇస్తామని, పథకాలు పొందేందుకు ఎలాంటి పైరవీ అవసరం లేదని తేల్చి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు మొదటగా, స్థలం ఉన్న అర్హులకే ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.



## కూల్చివేతలపై దానం నాగేందర్ ఆగ్రహం



ప్రజా గొంతుక డెస్క్ ఖైరతాబాద్ చింతల్‌బస్తీలో స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అక్రమ నిర్మాణాను కూల్చివేస్తున్న అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బల్దియా, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ఖైరతాబాద్ షాదన్ కాలేజీ ఎదురుగా ఫుట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణల కూల్చివేతలు చేపట్టారు.విషయం తెలుసుకున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అక్కడికి చేరుకున్నారు. వెంటనే కూల్చివేతలు ఆపాలని అధికారులను కోరారు. స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాకుండానే ఎలా కూల్చివేస్తారంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం జీవనం సాగిస్తున్న పేదవారిపై దౌర్జన్యం చేయడం ఏంటని మండిపడ్డారు.





# జాతీయ అవార్డును అందుకున్న నలువాల రాము

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ నిర్వహించు ఐదవ వార్షికోత్సవ మరియు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా భూపతిపూర్ గ్రామానికి చెందిన నలువాల రాము సమాజ సేవను గుర్తించి సావిత్రిబాయి పూలే జాతీయ ఐకాన్ అవార్డును ఇటీవల రవీంద్ర భారతి హైదరాబాదు నందు ప్రధానం చేశారు రాము గ్రామీణ వైద్యునిగా తెలంగాణ ఉద్యమ కళాకారునిగా పలు సేవా కార్యక్రమాల్లో మంచి గుర్తింపు తెచ్చుకొని ఎన్నో అవార్డులు సొంతం చేసుకొని జగిత్యాల జిల్లా లోని తనకంటూ ఒక మంచి గుర్తింపు పొందిన రాము ను భూపతిపూర్ గ్రామ ప్రజలు అభినందించారు సావిత్రిబాయి పూలే ఐకాన్ అవార్డు ఎక్స్ మినిస్టర్ శ్రీనివాస్ గౌడ్ సార్ గారు సీరియల్ యాక్టర్ జ్యోతి స్వరూప్ యాంకర్ రజని గారు మరియు అభిలాష సంస్థ అధినేత డాక్టర్ సరోజమ్మ చేతుల మీదుగా జాతీయ ఐకాన అవార్డు హైదరాబాద్ రవీంద్రభారతిలో పలు రాజకీయ సినీ యాక్టర్స్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది రాము మాట్లాడుతూ ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

# పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



బుధవారం నాడు చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామములో ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం కొరకు సమావేశం ఉదయం 8 గంటలకు పెద్దమ్మ తల్లి దేవాలయం (చెరువు కట్ట) దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముదిరాజ్ కుల బంధువులు హాజరైనారు. కుల పెద్దలు మాట్లాడుతూ దాదాపుగా గుడినిర్మాణం పూర్తి కావస్తుంది. ఇంకా కొంత నిర్మాణం మిగిలి ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు గుడి నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. అదేవిదంగా ప్రతి ఒక్కరు శనివారం నాడు ఏకాదశి రోజున ఉదయం 9 గంటలకు తప్పకుండ శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయం దగ్గరికి రాగలరని తెలియజేస్తున్నామని తెలిపారు. శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట గురించి మరియు పంతుల్ల గురించి మాట్లాడుటకు పూజ కార్యక్రమం గురించి మాట్లాడుటకు ప్రతి ఒక్కకు తప్పకుండ రావాలని తెలిపారు. గుడి నిర్మాణానికి సహకరించాలని కోరారు. పెద్దమ్మ తల్లి దేవాలయానికి సహకరిస్తున్న దాతలందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు జిన్నమోని రామకృష్ణ గౌరవ అధ్యక్షులు గట్టు పెద్ద రామచంద్రం, గట్టు సుధాకర్, ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశం, కానుగు జంగయ్య, గట్టు ముత్తయ్య కానుగు సత్తయ్య కానుగు యాదయ్య గట్టు రామచంద్రం గట్టు శ్రీను గట్టు లింగస్వామి గట్టు సాయి కిరాణ్ గట్టు ప్రశాంత్ గట్టు రమేష్ గట్టుశివ గట్టు నరేష్ గట్టు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# గోపరాజు పల్లి గ్రామసభలో గందరగోళం

వలిగొండ జనవరి 22 ప్రజా గొంతుక ప్రతినిధి

గోపరాజు పల్లి లో. బుధవారం. ప్రభుత్వం చేపట్టిన గ్రామసభ గందరగోళం మధ్య అధికారులు ఏమి సమాధానం చెప్పలేక చేతులెత్తేశారు. ప్రభుత్వం ఒక వైపు గ్రామసభలలోసంక్షేమ పథకాలు లిస్ట్ ఫైనల్ చేయాలని చెప్తుండగా అధికారులు అందుకు విరుద్ధంగా లబ్ధిదారుల ఫైనల్ లిస్టు మా చేతిలో లేదని చెప్పడంతో సిపిఎం టిఆర్ఎస్ సీపీఐ నాయకులు అధికారులను నిలదీశారు ప్రశ్నలు అడుగుతూ అధికారులపై మండిపడ్డారు సిపిఎం నాయకులు గాజుల ఆంజనేయులు ఎనుగుల నరసయ్య సాలిగంజి నరసయ్య. టిఆర్ఎస్ నాయకులు గాజుల అంజయ్య పోలేపల్లి రమేష్ పాలకుల యాదయ్య సిపిఐ నాయకులు సలిగంజి వీరస్వామి కృష్ణ కుమార్ పాల్గొనగా ఈ కార్యక్రమంలో సలిగంజి బిక్షపతి చిల్లర స్వామి పుల్లగూరల లింగారెడ్డి పాలకూర మల్లేశం జిల్లా నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన లో భాగంగా బాచారం గ్రామంలో గ్రామ సభ

పాపన్నపేట జనవరి22(ప్రజా గొంతుక)



పాపన్నపేట మండలం బాచారం గ్రామపంచాయతీలో బుధవారం రోజు ప్రజా పాలనలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ నాగ మాధురి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది, ఇందులో నాలుగు స్కీం లో భాగంగా జాబితాలను చదివి వినిపించి ప్రజల నుండి అభ్యంతరాలను స్వీకరించడం జరిగింది. ఈ గ్రామ సభలో స్పెషల్ ఆఫీసర్ గారు నాగ మాధురి, పంచాయతీ కార్యదర్శి ఇసాక్, గ్రామ పెద్దలు గణేష్, దుర్గయ్య, రాములు, నసిరుద్దీన్, సత్తయ్య, నారాయణ మరియు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొనడం జరిగింది

# ఆర్ గ్యారంటీ లపై గ్రామసభలలోనిలదీసిన ప్రజలు



భువనగిరి జనవరి 22 ప్రజా గొంతుక. ప్రతినిధి

ప్రభుత్వం ప్రజా పాలన గ్రామసభలలో ప్రజలు ఆరు గ్యారెంటీ లపై నిలదీశారు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో గోపరాజు పల్లి గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో అధికారులు. పాల్గొనగా ప్రజలు ఒక్కసారిగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు లబ్ధిదారులను ఇష్టానుసారంగా ఎంపిక చేయడం పై నిరసన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఒకవైపు గ్రామసభలలో ఫైనల్ చేయాలని చెప్తుండగా అందుకు విరుద్ధంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం పట్ల నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని వారన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామ సభలలోనే లబ్ధిదారులను ఎంపిక చేయాలని నిరసన వ్యక్తం. చేశారు



# యడవల్లి రంగసాయిరెడ్డి మృతదేహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించిన

మాజీ ఎంపీపీ సింగిల్ విండో చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జునసాగర్ నియోజకవర్గం:జనవరి:22

యడవల్లి రంగసాయిరెడ్డి మృతదేహానికి పూలమాలవేసి జోహార్లు అర్పిస్తున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జూలకంటి రంగారెడ్డి ,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కమిటీ సభ్యులు, మల్లికంటి చంద్రశేఖర్, నల్లబోతు సోమయ్య, వింజమూరి శివ తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలలో మాదిగల రాద్ధాంతం తగదు

ఎస్సీ సెల్ తాలుకా అధ్యక్షులు చింతల రాజ్ గోపాల్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



పదర మండలలోని ఉడుమిళ్ళ గ్రామంలో కొంత మంది మాదిగలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాద్ధాంతం చేయడం మంచిది కాదని ఎస్సీ సెల్ తాలుకా అధ్యక్షులు చింతల రాజ్ గోపాల్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అని కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అర్హులకు ఇవ్వడానికి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజలు అర్హత ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని గుర్తు చేశారు. అంతే కానీ అటు ప్రభుత్వాన్ని, ఇటు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు బద్నాం చేసే పనిలో ఉన్నారని మరోసారి ఇలాంటి రాగాంతం చేస్తే ఊరుకో నీదే లేదని ఎస్సీ సెల్ తాలుకా అధ్యక్షులు చింతల రాజ్ గోపాల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువత విభాగం నేత గంట్లా సునీల్, ఎస్సి సెల్ నేతలు వెంకటయ్య, పొలుమూరి రాజు, జగతి, సుగుణ రావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





# ,కొండారెడ్డిపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్

ఉచిత వైద్యశిబిరం కానం ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన యువ నేత వై రవీందర్ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేశంపేట్ మండల్ మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగ్ రావ్ సింగిల్ విండో చైర్మన్ గంద్ర జగదీశ్వర్ గౌడ్ మరియు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కల లక్ష్మీనారాయణ గౌడ్, మండల పార్టీ ప్రెసిడెంట్ మురళీధర్ రెడ్డి, నాయకులు ఫామ్ అంజిరెడ్డి, యరం శేఖర్ రెడ్డి, భూపాల్ రెడ్డి జగన్ మోహన్ రెడ్డి, పట్నం మహిపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు పసుల మల్లేష్, కోటేశ్వర్, జమాల్ ఖాన్, కంచుకోట దశరత్, ఉదయ్ కుమార్ గౌడ్ పల్లె లింగం మురళి,రామ్, బీరప్ప, నిదురం అంజయ్య, కృష్ణ, ఊరడి శ్రీనివాస్ పల్లె భాస్కర్, సూరం మచ్చేందర్, శ్రీకాంత్ గౌడ్, త్రిప్పిశెట్టి, రమేష్, అరవింద్, అసిఫ్, సురేష్, మహేష్, రాఘవేందర్, శ్రీశైలం, సంతోష్ గౌడ్, యాకుబ్, మాధవ్,ఏర్పల లింగం, డీలర్ శ్రీను, వడ్ల సంపత్ కుమార్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలు

మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని కోటి స్వప్న.. ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డు గత ప్రభుత్వ హయాంలో ఇవ్వనటువంటి ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు మరియు గత ప్రభుత్వ హయాంలో మీ సేవ కేంద్రాలలో పెట్టుకున్నటువంటి రేషన్ కార్డులో పేర్ల తొలగింపు మరియు పేర్ల జమచేయుట వంటి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ కోటి స్వప్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టినటువంటి ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు పేర్ల మార్పు చేర్పులు ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుంది. సోషల్ మీడియాలో ప్రభుత్వం మీద బురదజల్లే విధంగా వస్తున్నటువంటి వార్తలు ఎవరు పట్టించుకోవద్దు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మరియు రేషన్ కార్డులు తప్పకుండా ఈ ప్రభుత్వం అందిస్తుంది. అర్హులందరికీ అన్ని పథకాలు అందేలా చూస్తామని దేశిని స్వప్న కోటి తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శేఖర్ %ది% శ్రీకాంత్, ఆర్పీ జేరిపోతుల సృజన, సిబ్బంది ఉద్యోగులు కోడెం రాజు, దూడపాక స్వామి, అంగన్వాడి టీచర్ స్వప్న, కాంగ్రెస్ నాయకులు దేశిని శ్రీనివాస్, ఎండి సజ్జు, ఉడత వెంకటేష్, ఆడెపు దేవరాజ్, ఎండి ఖలీల్, మంద సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరిక.

మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో,
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 22:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామ్ రెడ్డి ఆధ్వర్యంలో శివంపేట్ మండల్ పోతులబొగుడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య ముఖ్య నాయకులు శర్మయ్య, విశ్వనాథం, కుమ్మరి నర్సింలు, బిక్షపతి, పందుల సత్యనారాయణ, పందుల వెంకటేశం, సత్యనారాయణ గౌడ్, కొలిచేల్వ యాదగిరి, 30 మంది ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది వారిని కండువా కప్పి ఆహ్వానించిన మన నర్సాపూర్ ముద్దుబిడ్డ టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, పోతులబోగుడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ప్రవీణ్ మరియు సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గ్రామ సభలు పెద్ద మాయ, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇదో స్టంట్

మాజీ ఎమ్మెల్యే పెద్ది మీడియా సమావేశంలో ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి



నిన్న జరిగిన నియోజకవర్గ పరిధిలో జరిగిన గ్రామసభలలో మేజారిటి స్థాయిలో స్వచ్ఛందం గా నిరసనలు తెలిపారు. నల్లబెల్లి మండల కేంద్రంలో జరిగే గ్రామ సభకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఎందుకు వచ్చారు లి నా రాజకీయ జీవితంలో మొదటిసారిగా చూస్తున్న నా స్వగ్రామంలో దుకాణాలు షాపులు బంద్ చేసి వందలాదిమంది పోలీసుల మధ్య గ్రామ సభ నిర్వహించడంలి గత దసర లో కాంగ్రెస్ నాయకులు గొడవలు సృష్టించడం చూశాం. చెన్నారావుపేట మండలం అమీనాబాద్ లో పత్తినా యాక్ తండాలో జరిగిన గ్రామ సభలో కూడా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పాల్గొని ప్రజాస్వామ్య నికి విరుద్ధంగా పనిచేశారు నిన్న మండల కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు కూడా శాంతి భద్రతల కు ఆటంకం కలిగించే కుట్ర కు పాల్పడ్డారు. లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముందుగా మేలుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాం గ్రామ సభలోప్రజలు, మీడియా ప్రతినిధుల పట్ల ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరు కరెక్ట్ కాదు. లి ఒక నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరు ప్రజలు గమనిస్తున్నారు. గ్రామ సభ కు మండల లో పోలీసుల నిర్బంధం లో కర్ఫ్యూ వాతావరణం కలిగించి గ్రామ సభ నిర్వహించారు లి గ్రామ సభలలో ప్రజలు పాల్గొనడం ప్రశ్నించడం వారి హక్కు దానిని పోలీసులతో అడ్డుకోవడం అప్రజాస్వామికం..ఎన్నికల ముందు మీరు ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారమే మీ హామీలను ప్రజలు అడుగుతున్నారులి 100 రోజులలోనే 6 గ్యారంటీలు 420 హామీలు పూర్తి చేస్తామని చెప్పారు కదా 400 రోజులైనా ఎందుకు జరగడంలేదు..ఎమ్మెల్యే ఎక్కడ పర్యటించినా చుట్టు పోలీసులే సామాన్యులకు ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేదా..నియోజకవర్గం లో వందల కోట్ల నిధులు రద్దు చేసింది మీరు కాదా లి లాభం వచ్చే పనులను మళ్ళీ టెండర్లు వేశారు, లాభం రాని పనులను రద్దు చేశారు. లాభం మీకు కష్టం నాది. 14 నెలల కాలంలో నియోజకవర్గ పరిధిలో మీరు చేసిన అభివృద్ధి ఎంది మార్పు అంటే నల్లబెల్లి గ్రామ సభ నా, మీ సొంత గ్రామంలో అధికారికంగా చాలా సార్లు గ్రామ సభ లో పాల్గొన్న ఎప్పుడు ఇంత పోలీస్ బలగాలను చూడలేదు నా సొంత గ్రామానికి ఎంత అభివృద్ధి జరిగిందో మీ గ్రామానికి కూడా అంతే అభివృద్ధి చేశాను. రైతు లకు ఇంకా 49 కోట్ల బోనస్ రావాల్సి ఉంది గ్రామ సభలు పెద్ద మాయ, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇదో స్టంట్ మీ ఆలోచన ల ఫలితం గా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ఇరవై ఎండ్లు వెనక్కి వెళుతుందివేల మంది పోలీసులు లేకుంటే తప్ప బయటకు రావాబిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నిధులతో తప్ప మరే అభివృద్ధి లేదుపోలీస్ వారికి మరో హెచ్చరికనాజోలికి వస్తే రాజ్యాంగ పరంగా, చట్ట పరంగా చర్యలు తీసుకుంటామేము నిజంగా నిరసన తెలుపాలంటే మీరు తట్టుకోగలరా, నల్లబెల్లి గ్రామ సభ ఏ ఉద్దేశంతో ప్రశాంత వాతావరణం లో జరగకుండా అడుగున పోలీసులు నిర్బంధం చేశారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు పిఏసిఎస్ చైర్మన్ మాజీ ఎంపీపీలు మండల పార్టీ నాయకులు క్లస్టర్ బాధ్యులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుతో ప్రజాధనం దుర్వినియోగం లక్ష 25 వేల కోట్లు

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా





మందమర్రి బుధవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి బుధవారం ఇందిరమ్మ మాడల్ హౌసింగ్ నిర్మాణం పనులకు ఎంపీడీవో కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలతో కలిసి భూమి పూజ చేసినారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సొంతిటి కలను సహకారం చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి ఉందని ఇందిరమ్మ పథకాన్నిఅరులైన లబ్దిదారులందరికీ ఇళ్లను మంజూరు చేస్తాం.రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చేస్తాంకేసీఆర్ లక్ష 25 వేల కోట్ల రూపాయలను కాళేశ్వరం ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడు.ఆ నిధులతో రాష్ట్ర ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించే అవకాశం ఉండేది.కేసీఆర్ తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల రాష్ట్ర ఖజానా ఖాళీ అయింది.తెలంగాణ రాష్ట్ర సాధన తో తమ ఆశలన్నీ నెరవేరుతాయని ప్రజలు భావిస్తే కేసీఆర్ ఓటేంద్దు పోకడల వాళ్ళ రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన గ్రామసభల్లో గత ప్రభుత్వ తప్పిదాలు కనబడుతున్నాయి రైతు భరోసా కోసం చేస్తున్న ఫీల్డ్ సర్వేలో సాగుకు యోగ్యంగాలేని భూములకు రియల్ ఎస్టేట్ వెంచర్లు, సినిమా థియేటర్లు ఇటుక బట్టీలకు రైతు బంధు ఇచ్చారుఈ విషయాలు అన్ని రైతు సదస్సులో రైతులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సర్వే చేసి అసలైన లబ్ధిదారులను గుర్తించి కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం సర్వే పూర్తి అయ్యాక అసలైన లబ్ధిదారులకు ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున రైతు భరోసా కల్పిస్తుంది కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడు రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాలేదు.. అయినా కూడా కాంగ్రెస్ 6 గ్యారంటీలు అమలు చేస్తుంది అని పేర్కొన్నారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# 50 కేజీల బియ్యం ఆర్థిక వితరణ చేసిన రాజు యాదవ్

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన ఆలకుంట్ల యాదమ్మ గారు కొద్దిరోజుల క్రితం మరణించారు.కాగా విషయం తెలుసుకున్న భారాస సీనియర్ నాయకులు కొండబోయిన రాజు యాదవ్ వారి ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మానవతా హృదయంతో బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించి 50 కేజీల బియ్యం వితరణ చేశారు.ఆపదలో ఆదుకున్న రాజు యాదవ్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేకల మల్లేష్,బండ వెంకటేష్,బాల్దే మహేష్,మేదరి గణేష్,నవీన్, సాగర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపోహాలు పడొద్దు...

సంక్షేమం నిరంతర ప్రక్రియ... డిప్యూటీ తాసిల్దార్ వి.వనతా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు
ప్రజా గొంతుక, ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో భాగంగా... డిప్యూటీ తాసిల్దార్ వి నవతా తో పాటు ఏఈఓ నాగారం కస్టర్ ఇంచార్జ్ శ్రీవిద్య, ఆర్ఐ పావని ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. డిప్యూటీ తాసిల్దార్ వి నవతా మాట్లాడుతూ... నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను ప్రభుత్వం అందించి..... అర్హులను గుర్తించేందుకు వార్ సభలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని సంక్షేమ అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాల కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ వారు సభను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారుఈ యొక్క కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, కావలి దశరథ, బండారి లింగం ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ కుండే.నరసింహ, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ లతీఫ్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ పల్నాటి యాదయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ ఐక్యవేదిక సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్నాటి నరేష్, మాజీ వార్డు సభ్యులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.. పిఏసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇల్లు ఎంతమందికి ఇప్పుడు సాంక్షన్ అయి ఉన్నాయో అందరికీ వచ్చే విధంగా ఉండాలని అదేవిధంగా అర్హులను గుర్తించి నిరుపేదలకు లబ్ధి చేరేవిధంగా ఉండాలని తెలియజేశారు. మహేశ్వరం మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి దశరథ మాట్లాడుతూ.... అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తాను ఎవరైతే అప్లికేషన్స్ పెట్టుకున్నారో వాళ్ల పేర్లు లిస్ట్ లలో రాకపోతే మాత్రం మీరు ఇప్పుడు అప్లై చేయండి తప్పకుండా అందరికీ వచ్చే విధంగా చేస్తాను అప్లై చేసిన వెంటనే పంచాయతీ కార్యదర్శి ఎస్ జానయ్య కి ఇచ్చినట్లయితే అవన్నీ కూడా పరిచయంలో తీసుకొని ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, వీటికి అప్లై చేసుకున్నట్లయితే అర్హులైన ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా చేస్తానని... మాజీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కావాలి దశరథ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ జానయ్య, గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

# రోడ్ భద్రత అనేది అందరీ సమిష్టి బాధ్యత ఇందులో ప్రతిఒక్కరుభాగస్వాములుకావాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిధి)





రోడ్డు భద్రత అనేది అందరి సమిష్టి బాధ్యత ఇందులో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు

బుధవారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో మెదక్ జూనియర్ కళాశాలలో వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు అనంతరం ర్యాలిని కలెక్టర్ రాహుల్ రాజ్ ఎస్పీ, ఉదయకుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారుమెదక్ కలెక్టరు రాహుల్ రాజ్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి...రోడ్ భద్రత నియమాలు సంబంధించి ప్లా కార్డులు పట్టుకుని జూనియర్ కళాశాల నుండి రాందాస్ చౌరస్తా వరకు భారీ ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రమాదాల నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై "ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రమాదాలను అరికట్టండి" "హెల్మెంట్ ధరించడం మన ప్రాణానికి ఎంతో రక్షణ" విద్యార్థినీ విద్యార్థుల నినాదాలతో పురవీధులు మారుమోగాయి, ర్యాలీ ప్రజల్లో చైతన్య దిశగా కొనసాగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలి,ప్రాణం చాలా విలువైనదని రోడ్ భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు... మోటార్ సైకిల్ మీద ప్రయాణిచ్చే ప్రతి ఒక్కరు తప్పకుండ హెల్మెట్ ను ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ఓవర్ స్పీడింగ్ మరియు ఓవర్ టేకింగ్ చెయ్యరాదనిచెప్పారు.తల్లితండ్రుల చేతుల్లో విద్యార్థుల భవిషత్తు ఉంటుంది అన్నారు.మీ తల్లిదండ్రులకు బైక్ నడిపే టప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని విద్యార్థులు చెప్పాలని కోరారురోడ్ భద్రత నియమాలు ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి వివిధ పాఠ్యాంశంగా చేర్చారని చెప్పారు. ట్రాఫిక్ రూల్స్ ప్రకారం కచ్చితంగా లెఫ్ట్ సైడ్ నుండి వెళ్ళాలని కోరారు..వాహన దారులు ట్రాఫిక్ సిగ్నల్ పాటించకుండా జంప్ చేస్తున్నారని దానీ వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు....సినిమాలో మాదిరిగా యువకులు స్ట%శీ%ట్స్ వేస్తూ బైక్ విన్యాసాలు చేయద్దు అన్నారు.. సినిమా కేవలం వినోదం కోసమేనని భావించాలనిచెప్పారు.ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూయుద్ధంలో మరణించిన దానీ కంటే కూడా రోడ్ ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య ఎక్కువ ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు..స్టూడెంట్ లైఫ్ నుండి రోడ్ భద్రత నియమాలు పాటించాలని కోరారు.రోడ్ ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే హాస్పిటల్ తరలించాలని కోరారు...స్కూల్ లో పాఠాలు నేర్చుకునేటప్పుడే రోడ్డు భద్రత నియమాలు నేర్చుకోవాలని కోరారు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాల కోసం అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా 20% మరణాలు జిల్లాలు తగ్గాయి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్. వెంకటస్వామి, ఆర్ అండ్ బి ఈ ఈసర్దార్ సింగ్ డీఎస్పీ ప్రసన్నకుమార్,, ఎం.ఈ.ఓ నీలకంఠం, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీలేఖ, శ్రీనివాస్ సంబంధిత అధికారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామసభలు పేరుకేనా..? పథకాలు అందజేయడానికా..?

ప్రభుత్వం చెప్పినవన్నీ ఉట్టిమాటలేనా?గ్రామసభలో తీర్మానం ప్రకటనలకే పరిమితమా

భువనగిరి జనవరి 22 ప్రజా గొంతుక.ప్రతినిధి



ముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పినట్టుగా సంక్షేమ పథకాలకు గ్రామ సభలో చివరి జాబితా చేయాలని చెప్పిన మాటలు ప్రకటనలకే పరిమితమా అని టిఆర్ఎస్ .సిపిఎ.సిపిఐ నాయకులు గాజుల అంజయ్య పోలేపల్లి రమేష్ పాలకూర యాదయ్య.గాజుల ఆంజనేయులు ఏనుగుల నరసయ్య ఫలిగంజి వీరస్వామి కృష్ణ కుమార్. గోపరాజు పల్లి లో జరిగిన గ్రామసభలో అధికారులను ప్రశ్నించారు ప్రభుత్వం ఒకవైపు అర్హులను గ్రామసభలలో ఫైనల్ చేయాలని చెబుతుంటే గ్రామాలలో అలాంటివి ఎక్కడా లేకుండా గ్రామసభలు పెట్టడం దేనికోసమని వారు మండిపడ్డారు ప్రజలు ఆందోళన చెందుతున్నారు కొన్ని గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇష్టాను సారంగా పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు వర్తింప చేస్తుండడంతో నిజమైన అర్హులకు న్యాయం జరగడంలేదని వారన్నారు ప్రభుత్వ పథకాలు రాజకీయాలకు అతీతంగా పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ప్రజలు అన్ని గ్రామాలలో నిరసన వ్యక్తం చేస్తున్నారని వారు అన్నారుఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి గ్రామసభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారుల దగ్గర నిరసన వ్యక్తం చేశారు

# డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో మహర్షి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

డిగ్రీ 3వ సెమిస్టర్ లో 10 జీపీఏ సాధించిన బీఎస్సీ(ఎంపీసీఎస్) స్టూడెంట్ యాకమ్మవిద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి ప్రజా గొంతుక న్యూస్,(జనవరి22) సూర్యాపేట :





బుధవారం వెలువడిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు.సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులోని కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ 3వ సెమిస్టర్ లో బీఎస్సీ(ఎంపీసీఎస్) స్టూడెంట్ ఇస్లావత్ యాకమ్మ 10కి 10 ఎస్ జీపీఏ సాధించినట్లు చెప్పారు.డిగ్రీ 3వ సెమిస్టర్ లో బీఎస్సీ(బీజెడ్ సీ) స్టూడెంట్ షేక్ అఫ్షా 9.20 జీపీఏ సాధించినట్లు తెలిపారు. డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్లో బీఎస్సీ (ఎంపీసీఎస్) స్టూడెంట్స్ పులుగుజ్జ ఐశ్వర్య 9.20, కీసర వర్షిత, అక్కినపల్లి శ్రీవాణి 9.04 జీపీఏ, బీఎస్సీ(బీజెడ్ సీ) స్టూడెంట్ శివరాత్రి రాజేశ్వరి 9.04 జీపీఏ సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాలతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించినట్లు తెలిపారు.తాము కళాశాలను ప్రారంభించిన రెండవ సంవత్సరంలోనే యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలను తమ కళాశాల విద్యార్థులు సాధించడం పట్ల ఆనంద వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధించేలా పట్టుదలతో చదవాలని అన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాగొంతుక న్యూస్జనవరి22,కొండమల్లేపల్లి

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు గ్రామ సభలలో రేషన్ కార్డు కోసం ఇతర పథకాల కోసం ప్రజలు అప్లికేషన్ లు పెట్టుకోవాలి..ఊట్కూరి వేమన్ రెడ్డి కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



కొండమల్లేపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో మంగళవారం నుంచి శుక్రవారం వరకు జరిగే గ్రామ సభలలో గ్రామ పంచాయతీ నందు గ్రామసభను నిర్వహించడం జరుగుతుంది. ఈ గ్రామసభలలో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,పిల్లల పేర్ల నమోదు కొరకు గురించి గ్రామసభను నిర్వహించడం జరుగుతుంది. కొత్త రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇండ్లు లిస్ట్ లో పేరు రానివారు ఈ గ్రామ సభనందు ....కొత్త రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అప్లికేషన్లను అధికారులకు అందజేయాలని మంగళవారం పత్రిక ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి తెలియజేశారు. దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ గారి ఆదేశాల మేరకుకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ గ్రామాల వారీగా ప్రజలందరికీ అందుబాటులో ఉండి దరఖాస్తులు అందించే సమయంలో ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల అభివృద్ధి నల్లబెల్లి గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులకు అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలనే సదుద్దేశంతో నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో 6 లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చారనీ మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు,అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామనీ అన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని చేసిన భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు,ఇస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంలో గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా సాగు చేసే భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి రూ.12000/- ఇవ్వబోతున్నాము.మొదటి దశలో సొంత ఇంటి స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామన్నారు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి,ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి మంజూరి చేస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా కోనసాగుతాయనీ,ఈ జనవరి 26 న కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.ఎలక్షన్ ముందు మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం.గ్యాస్ సిలిండర్లు 500 లకే ఇస్తున్నామన్నారు.ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో శ్రీమతి సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన గ్రామ సభ ధరఖాస్తుల స్వీకారణ నిరంతర ప్రక్రియ. జిల్లా. కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్. 22/01/25.






రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు కోసం గత ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని వారు ఈ గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం తాడ్వాయి మండలం బ్రహ్మాజీవాడ గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఇట్టి పథకాలలో అర్హత కలిగిన వారి పేర్లు రానివారు దరఖాస్తులు ఆయా కౌంటర్ లలో సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తులు తీసుకోవడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామ సభల్లోనే కాకుండా ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రజాపాలన కౌంటర్ లో కూడా దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. ఇపుడు సమర్పిస్తున్న దరఖాస్తుల పై పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభల్లో చదివిన జాబితాలపై అభ్యంతరాలు, ఆక్షేపణలు, చేర్పులు ఉంటే పూర్తివివరాలు గ్రామ సభలో తెలియజేయవచ్చని తెలిపారు. అనంతరం వివిధ పథకాల కోసం ఏర్పాటుచేసిన కౌంటర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి రాజారాం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ సాజిద్ అలీ, పంచాయతీ కార్యదర్శి రేణుక, వ్యవసాయ అధికారి నర్సింలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారి అందరికీ పథకాలు అందజేయాలి

కౌన్సిలర్ చింతలపాటి భరత మహాజన్. ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 22) సూర్యాపేట





: పట్టణం 17వ వార్డు చింతలచెరువు ప్రాథమిక పాఠశాల వద్ద ప్రభుత్వం నూతన ఆహార భద్రత వార్డు(రేషన్ కార్డు)మంజూరి మరియు ఇందిరమ్మ ఇండ్ల పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయడం కొరకు ఏర్పాటు చేసిన వార్డు సభ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్ మాట్లాడుతూ. ప్రభుత్వం బుధవారం రోజున నిర్వహించిన వార్డు సభలో రేషన్ కార్డు రేషన్ కార్డుల కొరకు ప్రవేశపెట్టిన జాబితా లో 350 వరకు దరఖాస్తులు మరియు ఇందిరమ్మ ఇళ్ల కొరకు రెండు జాబితాలుగా ఒకటి ఇంటి స్థలం కలిగిన వారు సుమారు 207 దరఖాస్తులు మరియు ఇంటి స్థలం లేని వారు 320 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఈ జాబితాలో ఇంకా చాలామంది అర్హులైన వారి పేర్లు రాలేదని కొంతమంది అనర్హుల పేర్లు కూడా రావడం జరిగిందని తెలియజేస్తూ ప్రజలందరికీ ఇది దరఖాస్తుల జాబితాగానే చూడవలసిందిగా దీని తదనంతరం తుది అర్హుల జాబితాను మున్సిపల్ మరియు రెవెన్యూ సిబ్బంది సహకారంతో ఎంక్వైరీ చేసిన తర్వాత అర్హులైన లబ్ధిదారుల జాబితా వస్తుందని తెలియజేశారు. ప్రభుత్వం అర్హులైన అందరికీ మళ్ళీ అప్లై చేసుకునే అవకాశం ఇవ్వాలని, మొత్తం దరఖాస్తుల నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని తెలిపారు. తుది జాబితాలో అనర్హులకి చోటు కల్పించవద్దని అన్నారు. వారికి వ్యతిరేకంగా అర్హులైన ప్రజల తరఫున పోరాటం చేస్తామని అన్నారు. అధికారులు ఇచ్చిన జాబితాలో అనర్హుల పేర్లు కూడ వున్నాయని, వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ ఇఇ కిరణ్ , వార్డు ఆఫీసర్ ఖాదర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, మాజీ కౌన్సిలర్ వేల్పుల సుధాకర్, తదితర వార్డు పెద్దలు ,యువకులు మరియు ప్రజలు పాల్గొన్నారు. వ

# మల్టీ లెవల్ మార్కెటింగ్ స్కీమ్ సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే ఆయుధం.

పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా బుధవారం



రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేస్తూ మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీమ్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజల సొమ్ము దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు రోజురోజుకు కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకునేందుకు కొత్త పద్ధతులను ప్రయోగిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీమ్ లతోపాటు క్రిప్టో కరెన్సీ, ఆగ్రో గార్మెంట్స్, హెర్బల్ అండ్ హెల్త్, గృహ పరికరాలు వంటి వాటిపైన పెట్టుబడులు పెట్టి అధిక మొత్తంలో లాభాలు గడించవచ్చు అని నమ్మించి ప్రజల నుంచి డబ్బులను దోచేస్తున్నారన్నారు. ఈ స్కీమ్ ల ప్రధాన లక్ష్యం విలాసవంతమైన వస్తువులు అందజేస్తామని, సొంత ఇంటి కలను నెరవేరుస్తామని, విదేశీ యాత్రలకు పంపిస్తామని మోసపూరితమైన వాగ్దానాలతో ఈ స్కీమ్లను నిర్వహిస్తున్న సైబర్ నేరగాళ్లు మొదటగా కొంత డబ్బుతో ప్రాథమిక సభ్యత్వాన్ని కల్పిస్తారన్నారు. సభ్యత్వం పొందిన వారితో మరికొంతమందిని చేర్పిస్తే పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయని ప్రజలను ప్రలోభపెడుతూ కోట్లలో డబ్బులు కొల్లగొట్టడం ఈ స్కీమ్ ల ప్రధాన లక్ష్యమన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలని ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రకటనలను నమ్మి మోసపోవద్దని, ఇలాంటి స్కీమ్ ల పట్ల నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి వాటిని నియంత్రించాలంటే వాట్సప్ యాప్, టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలో వచ్చే అనుమానిత లింకులను, %ఖుజూని టఅశ్రీవం%, అప్లికేషన్స్ ను ఎవరు కూడా ఓపెన్ చేయడం కానీ, ఇన్స్టాల్ చేయడం కానీ చేయవద్దన్నారు. సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయినట్లుగా భావిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. సమీప పోలీస్టేషన్ లలో కానీ పిర్యాదు చేయాలన్నారు. లేదా కమీషనరేట్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సైబర్ క్రైమ్ పోలీస్టేషన్లోనైనా బాధితులు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

# దరఖాస్తులకు చివరి తేది అంటూ ఏమి లేదు. డిప్యూటీ. సీఎం. భట్టి విక్రమార్క వెల్లడి.

పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి::రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లుపథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ ప్రజలు ఆందోళన చెందవద్దుదరఖాస్తులు సమర్పణ కు చివరి తేదీ ఏమీ లేదు,అపోహలు, తప్పుడు వార్తలు నమ్మవద్దుగ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదు, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమేగ్రామ సభల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు, సి.ఎస్ ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. 22/01/25.






పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలని, పథకాలకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాత్రి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి గ్రామ సభల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, 4 నూతన పథకాల అమలు కోసం నేడు గ్రామ సభలు ప్రారంభించి రాష్ట్రంలో మొదటి రోజు 4938 గ్రామ/ వార్డు సభలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామ సభలలో ప్రదర్శించిన పథకాల అర్హుల ప్రాథమిక జాబితాలో అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా స్వీకరించి విచారణ చేపట్టాలని, అనర్హులుగా తేలితే జాబితా నుంచి తొలగించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదని, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమేనని ప్రజలకు తెలియజేయాలని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు తీసుకుంటామని విచారించి అర్హులకు తప్పనిసరిగా పథకాలు అందిస్తామని ప్రజలకు స్పష్టంగా అధికారులు తెలుపాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రజా సంక్షేమ కార్యక్రమాల లబ్ధి పొందాలంటే ప్రజలు ఎప్పుడైనా మండలాలు , మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించ వచ్చని అన్నారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అర్హులను ఎంపిక చేసి పథకాలను వర్తింప చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మన రాష్ట్రంలో 91 లక్షల తెల్ల రేషన్ కార్డులు 2 కోట్ల 80 లక్షల లబ్ధిదారులతో ఉన్నాయని, గత 10 సంవత్సరాలలో నూతన రేషన్ కార్డులు జారీ చేయని కారణంగా ప్రస్తుతం ప్రజల నుంచి అధికంగా డిమాండ్ ఉందని అన్నారు. ప్రజా పాలన, మీసేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమానికి రేషన్ కార్డు లింక్ ఉండటంతో అర్హులందరికీ రేషన్ కార్డు జారి అయ్యేలా చూడాలని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రజలకు విశ్వాసం కల్పించాలని, నూతన దరఖాస్తులను స్వీకరించాలని, మన దగ్గరకు వచ్చిన ప్రతి దరఖాస్తు నువ్ విచారించి అర్హత ఉంటే రేషన్ కార్డు జారీ చేయాలని మంత్రి ఉత్తం తెలిపారు.రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే అనంతరం ఇండ్లు లేని దాదాపు 30 లక్షలమంది అర్హులను గుర్తించి వివరాలు జిల్లాలకు పంపామని, వీరిలో ఇంటి స్థలం ఉన్నవారిలో ప్రాధాన్యత క్రమం లో నిరుపేదలను మొదటి విడత కింద తీసుకొని ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో 145 గ్రామ సభలు, 23 వార్డు సభలు జరిగాయని తెలిపారు. ఆయా సభల్లో 293 రైతు భరోసా, 2407 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 7546 రేషన్ కార్డులు, 3541 ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ ఎవరు అధైర్య పడొద్దు అందరికీ ఇస్తాం

బెల్లంపల్లి లో ప్రజా పాలన గ్రామసభలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గడ్డం వినోద్ వెంకటస్వామి
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా బుధవారం



బెల్లంపల్లి పట్టణంలో ప్రజా పాలన గ్రామసభలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పాల్గొన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ ,అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని సదుద్దేశంతో చేపట్టారుఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూఅర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవద్దు ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు అధికారుల వద్ద ఉన్న జాబితా లో పేరులేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించాలని అధికారులకు సూచించారు.రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు.రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.మన ప్రజా ప్రభుత్వంలో టిఆర్ఎస్ వాళ్ళు చేసిన తప్పులు,అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు. కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు,ఆత్మీయ భరోసా ఇస్తామన్నారు.మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతో కట్టిస్తామన్నరు. నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి,ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు.ఈ ప్రక్రియ నిరంతరంగా జరుగుతాయి జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేస్తాంఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం.గ్యాస్ సిలిండర్లు 500లకే ఇస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ , మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేతా , ఎమ్మార్వో , ఎంపీడీవో , మున్సిపల్ కమిషనర్ , స్పెషల్ ఆఫీసర్, ఏసిపి రవికుమార్ , మాజీ మున్సిపల్ చైర్మన్ మునిమంద స్వరూప రమేష్ అధికారులు , వార్డ్ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# మాదిగ కలాబృందా రథయాత్రను విజయవంతం చేద్దాం

ఈనెల 28న వెయ్యి గొంతులు లక్ష డప్పుల రంగారెడ్డి జిల్లా సన్నాహ ప్రదర్శనను విజయవంతం చేద్దాం
మహేశ్వరం 28న మందకృష్ణ మాదిగ రాక ప్రజా గొంతుక, ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్
పెంట నోళ్ళ నరసింహ మాదిగఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ ఎమ్మెస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామం నుండి మాదిగ కళాబృందం రథయాత్ర ప్రారంభమంద కృష్ణ మాదిగ ఆదేశాలన్నారు మహేశ్వరం మండల ఇంచార్జ్ ఒక్కని రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ కళాబృందం రథయాత్ర, ఈరోజు మహేశ్వరం మండలం లో కోళ్ల పడకల్ గ్రామం నుంచి ప్రారంభమై పోరాండ్ల, దుబ్బచర్ల, సుభాన్పూర్, మాణిక్యమ్మ గూడెం, గ్రామలా మిడిగా కళాబృందం రథయాత్ర, డప్పు ప్రదర్శన నిర్వహించడం జరిగింది ప్రదర్శనలకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంట నోళ్ళ నరసింహ మాదిగ, ఎం ఎస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగాళ్ళ బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్ట గళ్ళ ప్రశాంత్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలనే డిమాండ్ తో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన జరగబోతుంది. ఈ యొక్క మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈనెల 28 రంగారెడ్డి జిల్లా కేంద్రంలో వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహ మహా ప్రదర్శన జరుగుతుంది ఈయొక్క ప్రదర్శనకు మహాజన నేత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా.......... పాల్గొననున్నారు కావున మాదిగలు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు డప్పుతో కదలి రావాలని వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహ ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో హనుమగళ్ళ చంద్రయ్య మాదిగ మాజీ ఎంపిటిసి కోళ్ల పడకల్,ఒత్తుల రఘుపతి మాదిగ వార్త విలేఖరి సీనియర్ నాయకులుఆనందం మహేశ్వరం మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్ యాదయ్య మాదిగ కోళ్ల పడకల్, అల్వాల రవికుమార్ సిపిఎం నాయకులు, నందిగామ నరసింహ మాదిగ మాజీ సీనియర్ నాయకులు, ఎం ఎస్ పి మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ, ఎంఎస్పి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కేశపగా రామచంద్ర మాదిగ, కేశాపగా స్వామి మాదిగ, బొర్ర రవి మాదిగ,తొంటా జంగయ్య మాదిగ, నడి కూడా అర్జున్ మాదిగ,సంపంగి ప్రవీణ్ మాదిగ, హనుమ గళ్ళ రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, పోరండ్ల ఉపసర్పంచ్ మల్లేష్ మాదిగ, మహేందర్ మాదిగా, సుభాన్ పూర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య మాదిగ, సుభాన్పూర్ ఎంపిటిసి కుమార్ మాదిగ, మల్లేష్ మాదిగ, ఏర్పుల గణేష్ మాదిగ , ఆదిరాల స్వామి మాదిగ,మంద మహేష్ మాదిగ,మాణికమ్మ గూడెం దర్శన్ మాదిగ,

# గ్రామ సభలో చదివిన జాబితా పేర్లు పైనల్ కాదు. జిల్లా. రెవిన్యూ అదనపు కలెక్టర్. (విక్టర్ )వెల్లడి.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 22/01/25.కరుణాకర్.

గ్రామ సభల్లో చదివిన జాబితాలో పేర్లు రానివారు ఇపుడు దరఖాస్తులు సమర్పించవచ్చని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. బుధవారం కామారెడ్డి మండలం షాబ్దిపూర్, సదాశివనగర్ మండలం తిరుమన్పల్లి గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు కోసం ప్రజాపాలన దరఖాస్తు చేసుకొని పేరు రానివారు ప్రస్తుతం ఏర్పాటు చేసిన కౌంటర్లో దరఖాస్తులు సమార్పించవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అర్హులైన ప్రతీ పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అదేవిధంగా లబ్ధుచేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామ సభల్లో కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, సదాశివనగర్ తహసీల్దార్ గంగా సాగర్, ఆయా మండలాల ఎంపీడీఓ లు, వ్యవసాయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకుల అలజడి

వలిగొండ జనవరి 22 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామంలో బుధవారం జరిగిన గ్రామసభ లో అధికారులు ప్రశాంతంగా గ్రామసభ నిర్వహిస్తుండగా కావాలని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక కొంతమంది టిఆర్ఎస్ సీపీఎం సిపిఐ నాయకులు ఆరోపణ చేయడం మంచిది కాదని ఒకవేళ నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగితే ఖచ్చితంగా వారికి న్యాయం జరిగేలా చూద్దామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీసర్ల మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ప్రజలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఆయన అన్నారు

# గ్రామ సభలో చదివిన జాబితా లో ఏమైనా పొరపాట్లు ఉంటే తెలుపాలి. జిల్లా అదనపు స్థానిక సంస్థల కలెక్టర్. డి. శ్రీనివాస్ రెడ్డి. వెల్లడి.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. 22/01/25



గ్రామ సభలో చదివి వినిపించిన జాబితా ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే తెలియజేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం పీట్లం మండలం మర్దండ, జోజి గావ్ గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు కోసం గత ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను గ్రామసభల్లో చదివి వినిపించారు, అట్టి జాబితాల్లో అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే వివరాలు తెలియజేయాలని అన్నారు. పథకాలకు అర్హులై ఉండి పేర్లు రానివారు ప్రస్తుత గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామసభలో దరఖాస్తు సమర్పించని వారు ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించవచ్చు, నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అట్టి దరఖాస్తులను తదుపరి పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ గ్రామ సభల్లో మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సును విజయవంతం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సును విజయవంతం చేయండి .గాంధారి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల శాఖ సర్వసభ్య సమావేశానికి .వెన్ రెడ్డి సంధ్యారాజు సభాధ్యక్షుత వహించగా. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు .గాంధారి ప్రభాకర్ పాల్గొని .గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సులు విజయవంతం చేయాలని కోరారు .పురపాలక సంఘం మరియు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీగ్యాన్ ప్రతిష్ట చౌటుప్పల్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 25 శనివారం రోజున ఉదయం 9 గంటలకు స్థానిక గాంధీ పార్కు నందు. గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంలో ఒక ఫీట్ ఎత్తుగల గాంధీజీ 500 విగ్రహాల ఏర్పాటు. 100 చేరకాల ప్రదర్శన. 500 మందితో బాల గాంధీల వేషధారణ .గాంధీ ఫోటో గ్యాలరీ. ఎద్దు గానుగ .గాంధీ విజ్ఞానానికి సంబంధిత ప్రదర్శనలు .సాంస్కృతిక కార్యక్రమాలు .గోపూజ .మరియు పురపాలక సంఘ చౌటుప్పల్. పాలకవర్గానికి వీడ్కోలు సన్మాన మహెూత్సవము. కార్యక్రమాలు ఉంటాయి కావున చౌటుప్పల్ మండల ప్రజా ప్రతినిధులు. అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు. గాంధీయవాదులు. ప్రకృతి ప్రేమికులు, విద్యార్థిని విద్యార్థులు. మరియు పట్టణ ప్రజలు .అత్యధిక సంఖ్యలో పాల్గొని. సదస్సుని విజయవంతం చేయగలరని. గాంధీ విజ్ఞాన కేంద్రాల కమిటీ .రాష్ట్ర కన్వీనర్ .గాంధారి ప్రభాకర్ కోరారు .ఈ కార్యక్రమానికి స్థానిక%బ% శాసనసభ్యులు .కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి .మునిసిపల్ చైర్పర్సన్ వెన్ రెడ్డి రాజు .గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్ రెడ్డి .వస్తున్నట్లుగా మండల అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్యారాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీపీ కృష్ణారావు .రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి .మహిళా కన్వీనర్ యానాల రాధిక .గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ .మండల అధ్యక్ష కార్యదర్శులు వెన్ రెడ్డి సంధ్య. డాక్టర్ ఉజ్జిని మంజుల .కోశాధికారి పోలోజు శ్రీలత .ఉపాధ్యక్షులు బొబ్బిలి సంధ్య మురళి . వనం మమత. భవాని. ఝాన్సీ బద్దం స్వప్న.సువర్ణ లక్ష్మి. మునుకుంట్ల పద్మావతి. షామిని. లక్ష్మి. విజయ. కీర్తన. చందన. సంధ్యా. నికిత. తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి లబ్ధిదారుని ప్రజా పాలన గ్రామ సభ లో లబ్ది చేకురుతుంది. బాన్సువాడ. సబ్ కలెక్టర్ కిరణ్మయి. వెల్లడి.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. 22/01/25.





అర్హులైన వారందరికీ ప్రజాపాలన కార్యక్రమం క్రింద లబ్ధిచేకూర్చడం జరుగుతుందని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. బుధవారం బాన్సువాడ మున్సిపల్ వార్డ్ నెం. 8,9,10,11 లలో జరిగిన వార్డు సభల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను వార్డు, గ్రామ సభల్లో చదివి వినిపించడం జరుగుతుందని, అట్టి జాబితాలో పేర్లు లేనటువంటి వారు, కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు వార్డు, గ్రామ సభల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ లలో సమర్పించవచ్చు అని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం దరఖాస్తు సమర్పించనీ వారు ఆ తదుపరి మున్సిపల్ కార్యాలయంలో గానీ, ఎంపీడీఓ కార్యాలయంలో గాని సమర్పించవచ్చు అని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. వార్డు, గ్రామ సభల్లో చదివిన జాబితాల్లో అనర్హులు ఉంటే తెలియజేయాలని, అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే పూర్తి వివరాలు తెలియజేయాలని తెలిపారు.అనంతరం నసురుల్లాబాద్, బిర్కూర్ మండలం తిమ్మాపూర్ లలో జరిగిన గ్రామ సభలలో సబ్ కలెక్టర్ పాల్గొని, గ్రామ సభల్లో నిర్వహిస్తున్న వాటిని పర్యవేక్షిస్తున్నారు. గ్రామస్తులు, పట్టణ వాసులు తెలిపిన అభ్యంతరాలను అధికారులకు తెలియపరుస్తున్నట్లు పేర్కొన్నారు.ఆయా సభల్లో మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయం, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ట్రాఫిక్-రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలి.జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది)



జాతీయ రోడ్డు భద్రతా మహెూత్సవాలను పురస్కరించుకొని జిల్లా %=ూ% శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జూనియర్ కాలేజీ గ్రౌండ్ నుండి రాందాస్ చౌరస్తా వరకు విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలికీ జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ ఐఏఎస్ మరియు జిల్లా ఎస్పీ,డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్, ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ.డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ...గత సంవత్సరం లో రోడ్డు భద్రత లో బాగంగా వాహనాల తనికి చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం వల్లన 20 మరణాల వరకు తగ్గించగలిగం అదే విదంగా ఈ సంవత్సరం కొత్త ప్రణాళికతో ప్రమాదల నివారణకు కృషి చేస్తున్నాం అని అన్నారు. ఈ వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని, ముఖ్యంగా ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తనవంతు బాధ్యతగా గుర్తించాల్సిన అవసరం వుందని, విద్యార్థులు రోడ్డు భద్రత గురించి కుటుంబ సభ్యులకు, బందువులకు తెలియజేయాలని, హెల్మెట్ లేకుండా బైక్ పై కుటుంబ సభ్యులు బయటకు వెళ్లకుండా చూడాలని అన్నారు. పరిమితికి మించి ఎక్కవ సంఖ్యలో ఆటోలలో వెళ్లరాదని, అతివేగం, అజాగ్రత్త తో ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని అన్నారు. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించి యువత వాహనాలను నడపడం ఒక హీరోయిజంగా భవించవద్దని, అలసత్వం వలన జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంగించిన వారికి పడే జరిమానాలు వాహన దారులు సురక్షితంగా ప్రయాణించేందుకే అనే విషయాలను వాహన దారులు గ్రహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో అధికంగా తలకు గాయం కావడం వలన ద్వీచక్రవాహనదారులు మరణించడం జరుగుతోంది. కావున, ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనం నడపాలని, విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ఇట్టి విషయాలను స్నేహితులకు, బంధువులకు తెలియజేయాలని కోరారు. జాతీయ రోడ్ భద్రతా మహెూత్సవాలను పురస్కరించుకొని ఈ నెల అంత జిల్లా పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమలపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

# ప్రజా పాలన వార్డు సభ విజయవంతం

## 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):








ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి కొందరికి నూతనంగా రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని రేషన్ కార్డులు రానివారికి రేషన్ కార్డులో కుటుంబ సభ్యులను చేర్పించడానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ అవకాశం ఇచ్చినందున అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని 41వ డివిజన్ కార్పొరేటర్ ఇందిరమ్మ కమిటీ చైర్మన్ పోశాల పద్మ స్వామి గౌడ్ అన్నారు.బుధవారం రోజున డివిజన్లోని నాగమయ్యా గుడి దగ్గర గ్రామ సభ జరిగిన దానిలో కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారుల దగ్గర నుండి దరఖాస్తులు తీసుకొని గ్రామ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడినారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అవుతాయి అన్ని అన్నారు.ప్రజలు సంతోషపడతారని ఆయన అన్నారు.ప్రభుత్వం తలపెట్టిన ప్రజాపాలనలో కొంతమంది నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు.150 మంది రేషన్ కార్డుల జాబితాను చదివి వినిపించారు గ్రామ సభ రోజు దరఖాస్తు చేసుకొనని వారికి లబ్ధిదారులు ఎవరైనా ఉంటే మహానగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో దరఖాస్తులను అందజేయుటకు అవకాశం కల్పించారన్నారు.గ్రామసభ పనితీరును పరిశీలించినారు.గ్రామ సభలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంద సన్నీ,ఎండి.యూసుఫ్(తబ్బు),గోగుల సాంబయ్య,స్వప్న,శృతి ఈ కార్యక్రమంలో మాట్లాడినారు గ్రామసభ రోజు లబ్ధిదారులు రేషన్ కార్డులు కావాలని రేషన్ కార్డులో తమ కుటుంబ సభ్యులను చేర్చాలని ఇందిరమ్మ ఇండ్లు కావాలని 750 మంది దరఖాస్తులు చేసుకున్నారు.ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం ఐదుగంటల వరకు లబ్ధిదారుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగింది.

# ప్రజా పాలన సభలో రెండవ రోజు పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




చౌటుప్పల పట్టణ కేంద్రంలోని వివిధ వార్డులలో ప్రజా పాలనలో భాగంగా రెండవ రోజు 08,16,వ వార్డు సభలలో పాల్గొన్నమున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు.వారు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మన శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నేతృత్వంలో అందరికీ పథకాలు అందే విధంగా మన అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలకు అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తాము అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలంలోనే చేపట్టినటువంటి కార్యక్రమాలు పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలంలోనే చేసిందని అన్నారు. ప్రజా పాలన అంటే ప్రజల కోసం ఏర్పడిన ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలందరూ గమనించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహా రెడ్డి,కౌన్సిలర్లు ఎండీ బాబా షరీఫ్,కొయ్యడ సైదులు, శ్రీమతి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ చిక్కా నరసింహా,షాదిఖాన చైర్మన్ కరీం,మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు, గుండెబోయిన ఐలయ్య, గోపనబోయిన మహేష్,కానుగుల వెంకటయ్య,షాధిఖానా మాజీ చైర్మన్ ఎండీ ఖలీల్, అన్నుబాయ్, ఉడుగు శ్రీనివాస్, చిలువేరు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి. జిల్లా అదనపు సంస్థల కలెక్టర్. డి. శ్రీనివాస్ రెడ్డి.

ప్రభాత దర్శిని కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్



వసతి గృహాల్లో నీ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలనైన్నాానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం పిట్లం లోని జ్యోతిభా పూలే గురుకులాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వసతి గృహాల్లోని విద్యార్థులకు శుభ్రమైన, రుచికరమైన భోజనం అందించాలని తెలిపారు. వంట గది లోని వంటలను, స్టోర్ రూం లోని సరుకులను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థిని లతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకులం అధ్యాపకులు పాల్గొన్నారు.



# కోదండ రామాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

ముఖ్య అతిథులుగా మందమారి జనరల్ మేనేజర్ దేవేందర్ దంపతులు

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ బుధవారం

కోదండ రామాలయంలో సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు అంబా ప్రసాద్,రామకృష్ణ,శరత్ శర్మ,సాయి గార్ల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించినారుఅయోధ్యలో పవిత్రమైన శ్రీ బాల రాముడి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించి సంవత్సరము అయినా సందర్భంగా వజ్రోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా మందమరి ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్ దంపతులు గోమాత దీక్షా స్వాములు భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించినారు .



# వార్డ్ ప్రజల కోసం బోరు వేయించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డ 16,వ వార్డులో ఉన్నటువంటి సంతోషిమాత దేవాలయం ఆవరణలోమున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వార్డు ప్రజల కోరిక మేరకు తన సొంత నిధులతో మంచినీటి సౌకర్యం కొరకై బోరు వేయించడం జరిగినది. అదే విధంగా వార్డులోని రాయల్ యూత్ అసోసియేషన్ మైనార్టీ భవన నిర్మాణం పూర్తి కావస్తున్న తరుణంలో భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండీ బాబా షరీఫ్ మాజీ ఎంపీపీ చిక్క నరసింహ, కానుగుల వెంకటయ్య, ఎండి ఏజాస్,ఎండీ ఖలీల్, ఊదరి శామ్, ఆవుల యేసు, చిలువేరు శ్రీశైలం,మైలవరం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఔదార్యం చాటుకున్న పాఠశాల పూర్వ విద్యార్థి

మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు పూర్వ విద్యార్థి సహకారం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్





జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సురక్షితమైన త్రాగు నీటి సౌకర్యంకై పూర్వ విద్యార్థి తన స్వంత ఊరిలోని పాఠశాలలో తన వంతుగా సహాయం చేయాలి భూపతిపూర్ వాసి అమెరికాలో ఉంటున్నటువంటి పునుగోటి భరత్ రావు వారి తండ్రి భాస్కర్ రావు జ్ఞాపకార్థం తాను చదువుకున్న పాఠశాలకు తన వంతుగా సహాయం చేయాలి అనే మానవతా దృక్పథంతో విధ్యార్తులకై 32000/- ముప్పై రెండు వేలతో మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఆర్థిక సహాయం చేసారు. ఈ%ఖ% సందర్భంగా పునుగోటీ భరత్ రావు ని ప్రధానోపాధ్యాయుడు తిరుక్కోవెల వేణుగోపాల్, ఉపాధ్యాయులు గుర్రం మారుతి, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, ఉపసర్పంచ్ అన్నవేణి వేణు, పాఠశాల యాజమాన్య కమిటీ మాజీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, మరియు గ్రామ ప్రజలు అభినందించారు.




# త్వరలో క్షయ(టీ.బి) వ్యాధి నిర్మూలనే లక్ష్యం గా 18 ఏళ్లు పై బడిన వారికి బి.సి.జి. టీకా ప్రారంభం కానుంది..

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)

ఈ రోజు జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం లో డాక్టర్స్ కు మరియు ఆసుపత్రి సూపర్వైజర్ సిబ్బందికి గూగుల్ మీట్ ద్వారా వర్చువల్ గా జిల్లా వాక్సిన్ మేనేజర్ రవీందర్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఏం హెచ్ ఓ డాక్టర్ మోహన్ సింగ్ మాట్లాడుతూ 60 ఏళ్లు పై బడిన వారందరికీ,బీఎంఐ 18 కంటే తక్కువ ఉన్నవారికి,మద్యం తాగేవారికి,ఇప్పుడు పొగతాగుతున్నవారికీ,గతంలో పొగతాగినవారికి,క్షయ వ్యాధిగ్రస్తులకు మరియు గత 5 ఏళ్లగా క్షయ వ్యాధి గ్రస్తులున్న ఇంట్లోని ఇతర కుటుంబ సభ్యులకు బి సి జి టీకా వేయాలని,గత కొద్ది కాలంగా చేస్తున్న సర్వే వివరాలు టీబీ విన్ ఆప్ లో పొందు పరచాలని అన్నారు.కార్యక్రమంలో వర్ధన్నపేట డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మోహన్ సింగ్,జిల్లా వాక్సిన్ మేనేజర్ రవీందర్,జిల్లా క్షయ నిర్మూలన సంస్థ సిబ్బంది చంద్రగిరి నరేష్,అశోక్,సుభాషిణి,కొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఎల్లారెడ్డి పట్టణం లో దివ్యంగుల ఉప కరణాల పంపిణి కార్యక్రమం.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. 22/01/25

ఎల్లారెడ్డి పట్టణంలోని కెవికె ఫంక్షన్ హాల్లో బుధవారం వికలాంగుల ఉపకరణముల ఎంపిక శిబిరం అలీమ్ కో హైదరాబాదు మరియు జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి శిబిరానికి ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని 587 మంది వివిధ రకాల వైకల్యము కల వికలాంగులు హాజరైనారు.ఇట్టి శిబిరమునందుఎంపిక చేయబడిన వికలాంగులకు అలింకో కంపెనీ ద్వారా ఉచితముగా ఉపకారణాల పంపిణీ చేయబడును. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల , ఎల్లారెడ్డి సిడిపివో, సూపర్వైజర్ లు , జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా మొగులయ్య ఏకగ్రీవం

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ అధ్యక్షులుగా మొగులపల్లి మొగులయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు చెన్నయ్య కొత్తపల్లి,ఉపాధ్యక్షులు, బాలరాజు లింగంపల్లి, మాసయ్య,మల్కాపూర్ తిరుపతయ్య,ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి. లింగం,యాదయ్య,కార్యదర్శి, ఆంజనేయులు వీరాపూర్ మండల కమిటీలో ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మందిపాల్ వెంకట్ తెలంగాణ పంచాయతీ రాజ్ కార్యదర్శి, చౌడాపూర్ మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పరిగి అశోక్,మండల ప్రధాన కార్యదర్శి కుమార్,సలహాదారులు. రాములు,చెన్నయ్య,మల్కయ్య, బాలకృష్ణ,శ్రీకాంత్,పెంటయ్య, బన్నీ,కృష్ణయ్య,మహేష్,చౌడాపూర్ మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ప్రభు,ఉప అధ్యక్షులు సుందరకాండ,విజయ్, ప్రభాకర్,జంగయ్య,గణేష్,శీను, యాదయ్య,చందు,ప్రశాంత్,శీను వెంకటేష్,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నానాలతో అయోధ్య రాముని రూపం రామరాజు వైవిధ్యం

11వేల నానాలతో అయోధ్య రాముని ప్రతిరూపం



అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్టాపన ప్రథమ వార్షికోత్సవ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని అయోధ్య బాలరాముని అద్భుత చిత్రాన్ని అన్ని రకాల పాత నాణాలను ఉపయోగించి 11వేల నానాలతో అత్య అద్భుతంగా రూపొందించి రామకోటి కార్యాలయంలో బుధవారం నాడు ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ కోట్లాది హిందువుల ఆరాధ్యదైవం శ్రీరామచంద్రమూర్త అన్నారు. శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు. రామనామమే శాశ్వతం అన్నారు. అలాంటి రామ నామాన్ని ప్రతి ఒక్కరూ లిఖించి తరించాలన్నారు.



# రాజీవ్ గృహకల్ప లో నివసిస్తున్న వారికి హక్కు పత్రాలు ఇవ్వాలి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

ఈరోజు కాజీపేట మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు బట్టుపల్లి రోడ్ లో ఉన్న రాజీవ్ గృకల్ప ఫస్ట్ ప్లేస్ లో ఉన్న ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలివ్వాలని ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమంలో గుడిసవాసుల సంఘం అధ్యక్షుడు ముక్కెర రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం నిర్మించిన రాజీవ్ గృహకల్ప అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇండ్లను రక్షించి నిరుపయోగంగా ఉన్న ఇండ్లను గత నాలుగు సంవత్సరాల నుండి ఇల్లు లేని నిరుపేదలు వాటిని చదును చేసుకొని ఆ ఇండ్లలో సుమారు 300 మంది వరకు నివసిస్తున్నారు ఈ మధ్యకాలంలో ప్రభుత్వ అధికారులు సర్వే నిర్వహించడం జరిగింది.అధికారులు పాలకులు అందులో నివసిస్తున్న పేదవారికి ప్రజలకే పట్టాలిచ్చి నిరుపయోగంగా ఉన్న ఇండ్లను రిపేర్ చేసి ఇవ్వాలని మౌలిక సదుపాయాలు కల్పించి మంచినీటి సౌకర్యం కరెంటు వీధిలైట్లు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వము అధికారులు సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం తదనంతరం కాజీపేట మండలం డిప్యూటీ తాసిల్దారు గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎండి ఇస్మాయిల్ జుబేదా జహీరా శ్యాము రాఘవరెడ్డి యాకమ్మ జుబేదా విమల యాకూబ్ పాషా దివ్య సదానందం వాణి రాజ్ కుమార్ మహబూబ్ సూరయ్య మనసూర్ తదితరులు పాల్గొన్నారు.



# క్యాట్ ఒలంపియాడ్ లో సత్తా చాటిన శ్రీ చైతన్య తుక్కుగూడ విద్యాసంస్థ

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్

క్యాట్ ఒలంపియాడ్ లో సత్తా చాటిన శ్రీ చైతన్య తుక్కుగూడ విద్యాసంస్థ.దేశవ్యాప్తంగా నిర్వహించే క్యాట్ ఒలంపియాడ్ పరీక్షలో తుక్కుగూడ శ్రీ చైతన్య విద్యార్థులు తమ ప్రతిభను చాటారు.ఎం సాన్వి శ్రీ,ఎస్ సాన్విక,పి.వివేక్,గుడ్డు కుమారులు క్యాష్ అవార్డుతో పాటు,మరియు మెరిట్ సర్టిఫికెట్లు సాధించారు.కే.భువన శ్రీ,జి హరిప్రియ,జి వెంకట సత్య శ్రీ,శ్రీ వాస్తవ యువిక,ఏ.శ్రీ సాయి తేజ,ఆన్య గుప్త,ఎం.ప్రవల్లిక,ఎం.గణేష్ గోల్డ్ మెడల్ మరియు సర్టిఫికెట్స్ సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ నాథ్ విద్యార్థులను అభినందించారు.ఏజీఎం ఖాసిం అలీ విద్యార్థులను ప్రోత్సహించినందుకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.తుక్కుగూడ శ్రీ చైతన్య బ్రాంచ్ ను అన్ని రంగాలలో పురోగతి సాధించేలా కృషిచేసినరని పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య ఉపాధ్యాయులను ప్రశంసించారు.అకాడమిక్ కోఆర్డినేటర్ రమేష్ తన చేతుల మీదుగా విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ అందించారు.ఈ కార్యక్రమంలో డీన్ వెంకటయ్య,ఉపాధ్యాయులు కుమార్,రత్నమంజూష,శివ,సౌజన్య,మల్లేశం మరియు ఏవో నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఉచిత గుండె, కిడ్నీ ఎముకల వైద్య శిబిరం హుజూర్ నగర్ ప్రజా గొంతుక జనవరి 22




హుజూర్ నగర్ పట్టణం టౌన్ హాల్ లో చేయూత పాస్టర్స్ ఫెలోషిప్, హుజూర్ నగర్ నియోజకవర్గ మరియు పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు సౌజన్యంతో ఏర్పాటుచేసిన మెగా వైద్య ఉచిత శిబిరంలో అపోలో హాస్పిటల్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ కు చెందిన డాక్టర్స్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కరుణాకర్ రాపోల్, ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ జి సత్యనారాయణ, ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ కిరణ్ వర్మ ఉద్దరాజు మరియు హైదరాబాద్ నుండి వచ్చిన మహిళ వైద్యులు వైద్య శిబిరానికి ఆరోగ్య సంబంధిత ఇబ్బందులతో పాల్గొన్న 300 మందిలో అవసరమైన వారికి ఈసీజీ, 2డి ఎకో, యూరిన్ ఎగ్జామినేషన్, క్రియాటినం పరీక్షలు ఉచితంగా నిర్వహించి హాజరైన ప్రతి ఒక్కరికి ఆరోగ్యానికి సంబంధించిన ఇబ్బందులను పరిశీలించి ఉచితంగా వైద్య సహాయం అందించడం జరిగింది.. కార్యక్రమ నిర్వాణ పాస్టర్ కె. జె ఉదయ బాబు, టి కృపానందం, కే సతీష్, ఆర్ ఫిలిప్స్, యోహాన, పి సుందర్ రావు, జి సామేలు, ఎల్ జాన్ వెస్లీ పరిశీలించగా అతిథులుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ నేరేడుచర్ల ఎక్స్ జడ్పీటీసీ రాపోలు నరసయ్య హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, పట్టణ ఎస్సై ముత్తయ్య, కోడి ఉపేందర్ యాదవ్, మేళ్లచెరువు ముక్కంటి. వైద్య శిబిరాన్ని ప్రారంభించి,ప్రజలు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసి. వైద్య శిబిరానికి ఉచితంగా సేవలందించడానికి హైదరాబాద్ నుంచి వచ్చినటువంటి డాక్టర్స్ బృందానికి శాలువా పూలబుకేలతో ఘనంగా సన్మానించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్స్ డేవిడ్, పాల్, సుధాకర్,గండు సామెల్, దేవ సాయం, రవికాంత్, రాజు, అనోక్, తదితరులు పాల్గొన్నారు వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఉచితంగా వైద్య సాయం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేసినారు.

# కామారెడ్డి లో పామాయిల్ యూనిట్ హర్షణీయం

జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్ ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్.
కామారెడ్డి/బీబీపేట్, జనవరి, 22:



దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు 2025లో తెలంగాణ కు పెట్టుబడులు భారీగా మొదలవడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేసారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రముఖ అంతర్జాతీయ కంపెనీ నిత్యావసర వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్లలో ఒకటైన యూనివలివర్ గ్లోబల్ సంస్థతో కీలక ఒప్పందం కుదిరిందన్నారు కామారెడ్డి జిల్లాలో ఆయిల్ ఫామ్ ఉత్పత్తి కేంద్రం, మరో చోట బాటిల్ క్యాప్ లను తయారు చేసే యూనిట్ ను తెలంగాణలో ఏర్పాటు చేస్తామని సంసిద్ధత వ్యక్తం చేసి ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం గర్వకారణమన్నారు కామారెడ్డి జిల్లాలో రైతులు అధికంగా ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తున్నారని ఆయిల్ ఫామ్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్న నిర్ణయంతో పామాయిల్ రైతులకు గిట్టుబాట ధర లభిస్తుందని,స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని రైతులు, యువత హర్ష్యం వ్యక్తం చేస్తున్నారన్నారు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధి , రైతుల ఆదాయాన్ని స్థిరంగా పెంచేందుకు ప్రత్యేక దృష్టి సాధించిందడానికి ఇదే నిదర్శనమన్నారు రైతుల అభివృద్ధి, యువత సంక్షేమం కోసం అంతర్జాతీయ కంపెనీతో ఒప్పందం చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి జిల్లా రైతాంగం తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

# తెలంగాణ స్టేట్ సివిల్ సప్లయీస్ హమాలీ సమ్మెతో సాదించికున్న హమాలీ కూలి రేట్లు ఏఐటీయుసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పులసారంగపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి జాక్కు రాజు గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



హనుమకొండ లోని అంబేద్కర్ భవనం పక్కన సివిల్ సప్లాయ్ హమాలీ గోదాంలో బుధవారం రోజు ఎఐటీయుసి హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో సివిల్ సప్లాయ్ హమాలీ కార్మికుల ప్రభుత్వం కూలి రేట్లు పెంచి జీ.వో.ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయిస్ కార్పొరేషన్లో పనిచేస్తున్న హమాలీల ఎగుమతి, దిగుమతి హమాలీ రేట్లు ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి పెంచి, గత ప్రభుత్వాలు అమలు చేసిన హమాలీ రేట్లను ఇతర సంక్షేమ పథకాలను అమలు చేయటానికి కాలయాపన చేయటంతో హమాలీ కార్మికులు చట్టబద్దమైన సమ్మె నోటీసు ఇచ్చి 7 రోజులు సమ్మె చేస్తే ప్రభుత్వం ఎట్టకేలకు దిగివచ్చి హమాలీ రేట్లను పెంచుతూ జి.ఓ.విడుదల చేసిందని ఎఐటియుసి సివిల్ సప్లయిస్ హమాలీ యూనియన్ హనుమకొండ జిల్లా ఎఐటీయుసి అధ్యక్షులు వేల్పుల సారంగపాణి ప్రధాన కార్యదర్శి జక్కురాజు గౌడ్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.సివిల్ సప్లయిస్ శాఖామాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర రేషన్ డీలర్ల అధ్యక్షులు బత్తుల రమేష్ గారలు హమాలీల సమ్మెకు సంఘీభావం మద్దతు తెలియజేయటమే కాకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావటంతో మంత్రిగారు హమాలీ కార్మిక సంఘాల నాయకులతో సంప్రదింపులు జరిపి సమ్మెను ఆపాలని కోరటంతో సమ్మెను విరమించటం జరిగిందని ఆయన తెలిపారు. గతంలో ఎన్నడూ లేనంత కాలయాపన ప్రభుత్వం చేసి ఎట్టకేలకు 04.10.2024 న జరిగిన చర్చల ఫలితంగా అంగీకరించిన వాటికి జి.ఓ.విడుదల చేసినందుకు సివిల్ సప్లయిస్ కమీషన్ చౌహన్, హనుమకొండ జిల్లా జే.సి.వెంకట్ రెడ్డి, డీ.టి.మమత ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. హమాలీ రేట్లను రూ.26/- నుండి రూ.29/- లకు పెంచి జి.ఓ.విడుదల చేసి వెంటనే బకాయి హమాలీ రేట్లను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం క్రింద పనిచేసే ప్రతి ఒక్కరికి ఒకే రకమైన వేతనాలు చెల్లించాలన్న సుప్రీంకోర్టు తీర్పును సివిల్ సప్లయిస్ అధికారులు దిక్కరించి కేవలం 500ల మెట్రిక్ టన్నుల గోడౌన్లోపనిచేసే మహిళలకు రూ.6000/-లు, 10వేల మెట్రిక్ టన్నుల గోడౌన్లలో పనిచేసే మహిళలకు రూ.6500/-లు, 10వేల మెట్రిక్ టన్నుల పైన ఉన్న గోడౌన్లలో పనిచేసే మహిళలకు రూ.7,000/-లు పెంచి మహిళా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా సుప్రీం కోర్టు తీర్పును ఆపహాస్యం చేయటమేనని మహిళలందరికి ఒకేరకమైన వేతనం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. దసరా పండుగ సందర్భంగా ఇచ్చే బోనస్ / ఇన్సెంటీవ్ గతంలో ఇచ్చిన రూ.6500/- ల నుండి రూ.7500/-లకు పెంచి చెల్లిస్తామని తెలిపినందుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. దసరా పండుగ సందర్భంగా గత అనేక సంవత్సరాలుగా హమాలీ కార్మికులకు ప్రతి సంవత్సరం ఇస్తున్న స్వీటు బాక్స్ రేటును రూ.800/-ల నుండి రూ.900/-లకు పెంచి చెల్లించటం శుభపరిణామని ఆయన అన్నారు. హమాలీలకు యూనిఫాం 2 జతలు ప్రతి 2 సంవత్సరాలకు ఇస్తున్నట్లుగా 1300 రూపాయల నుండి రూ.1600లకు పెంచి చెల్లించటాన్ని ఆయన ఆహ్వానించారు. మహిళలకు బ్లౌజులు కుట్టుకూలీ కోసం 2 బ్లౌజులకు 200లు చెల్లించటం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా లేదని ఆయన తెలిపారు. గతంలో ఏనాడు హమాలీ రేట్ల పెంపుదల జి.ఓ. విడుదల, బకాయి రేట్ల చెల్లింపుకు ఇంత ఆలస్యం ఏ ప్రభుత్వంలో జరగలేదని భవిష్యత్తులో సమ్మె చేసే పరిస్థితి రాకుండా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. హమాలీ కార్మికుల దహన సంస్కారాలకు రూ.20,000లు గతంలో చెల్లిస్తుంటే నేడు విడుదల చేసిన జి.ఓ.లో ఆ విషయాన్ని పొందుపర్చకపోవటాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రభుత్వం వెంటనే జి.ఓ.ను సవరించి రూ.20000ల నుండి రూ.30,000లకు పెంచి ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లిస్తున్నట్లు చెల్లించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లాయ్ హమాలీ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కుక్కల మల్లయ్య,కొనుపుల బిక్షపతి, కుక్కల యాకయ్య,కన్నబోయిన కుమార్, దాసరి ఐలయ్య, ఆకుల సుధాకర్ ఏఐటీయుసి గొల్లే మహేందర్ హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు టై,బెల్ట్,ఐడి కార్డులు పంపిణీ

ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు అవసరం
ప్రధానోపాధ్యాయులు పాండు రంగయ్య,పాఠశాల చైర్మన్ సుధా రాములు గౌడ్
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులందరికీ టై,బెల్టు మరియు ఐడి కార్డులను మాజీ ఎంపిటిసి పద్మ రఘు గౌడ్ దంపతులు వారి కుమారుడు హర్షవర్ధన్ గౌడ్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు పంపిణీ చేశారు.అదేవిధంగా గ్రామానికి చెందిన వాడల బాలచంద్రయ్య విద్యార్థులకు టైలు అందజేశారు. షాబాద్ బాలకృష్ణయ్య ఐడి కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సుధా రాములు,ప్రధాన ఉపాధ్యాయులు పాండు రంగయ్య మాట్లాడుతూ మన గ్రామ పాఠశాలలోని విద్యార్థులకు గ్రామస్తులు సహాయ సహకారాలు అందించినందుకు వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి అనురాధ బాల్ రెడ్డి,మాజీ సర్పంచి ఏ.రాములు గౌడ్,గ్రామ పెద్దలు, గ్రామ నాయకులు,ఆనంద్, భీమయ్య,కిష్టయ్య,నరేష్,శంకర్, భాగ్యమ్మ,ఉపాధ్యాయులు కిరణ్ కుమార్,సరిత,రుక్మిణి,శివశంకర్, శ్యాంసుందర్,యాదయ్య, మహమూద్,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్స్ ను తక్షణమే కన్వర్షన్ చేయాలి

ఆర్టిజన్స్ జెఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ యన్నమల్ల నరేందర్
జిల్లా జేఏసీ చైర్మన్ మేడె మారయ్య సూర్యాపేట లో మూడో రోజుకు చేరిన ఆర్టిజన్ ల రిలే నిరాహార దీక్షలు
ప్రజా గొంతుక న్యూస్,(జనవరి22) సూర్యాపేట:




విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్ ను తక్షణమే కన్వర్షన్ చేయాలని ఆర్టిజన్స్ రాష్ట్ర జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ యన్నమల్ల నరేందర్, జిల్లా జేఏసీ చైర్మన్ మేడే మారయ్య డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ విద్యుత్ కార్యాలయం వద్ద టీవీ ఏసి జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్టిజన్స్ రిలే నిరాహార దీక్షలు బుధవారానికి మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో గత 20 సంవత్సరాలుగా ఎవరికి ఆటంకం కలిగించకుండా విధులు నిర్వహిస్తున్నామని అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఆర్టిజన్ లను గుర్తించిందని కానీ బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్స్ ను అమలు చేస్తూ రెగ్యులర్ ఉద్యోగులకు, ఆర్టిజన్స్ కు వ్యత్యాసం కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్ లను జూనియర్ లైన్ మెన్ లు గా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. చాలీచాలని వేతనాలతో జీవనాన్ని గడుపుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించేలా కన్వర్షన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్స్ జిల్లా కన్వీనర్ కొండ నకులుడు, కో కన్వీనర్ అక్కినపల్లి శ్రీశైలం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం,యాకయ్య, జిల్లా వైస్ చైర్మన్ తిరపయ్య, జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ దాసోజు రవీంద్ర చారి, డివిజన్ ప్రెసిడెంట్ సంకేపల్లి దయాకర్ రెడ్డి, మహిళా నాయకులు నిమ్మనగోటి నాగమణి, జి, దీప్తి, పి, లక్ష్మమ్మ, జి, శివలీల, ఎండీ సఫియా, ఈశ్వరమ్మ, శ్రీవిద్య, తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండేల రాజేందర్ రెడ్డి

మన సాక్షి గొంతుక / తెలంగాణ బ్యూరో



కేశంపేట మండలంలోని లింగం ధన్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో స్పెషల్ అఫీసర్ నర్సింగరావు, ఎంపీ ఓ. కిష్టప్ప, రెవెన్యూ ఇంచార్జ్ జగదీశ్, పంచాయతీ కార్యదర్శి శ్రీశైలమ్, సింగల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండేల రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండేల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ పారదర్శకంగా అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేయడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. పేద ప్రజల కష్టాలను అర్థం చేసుకొని, వారికి అవసరమైన సహాయం అందించడంలో ఏ నిమిషం ఆలస్యం చేయకూడదని అధికారులను సూచించారు.ప్రజా పాలనలో ప్రతి పథకానికి పారదర్శకత ముఖ్యమని, నిస్వార్థ సేవే తమ విధేయత అని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ. రాంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ లింగం ధన అధ్యక్షులు చిన్న రామస్వామి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు బండేల తిరుపతిరెడ్డి, నాయకులు నాగిళ్ళ జంగిలయ్య, ఎన్. బాలయ్య, కోలా గుమ్మడయ్య, కావలి యాదయ్య, పి. నాగులు, మంగలి బాలకృష్ణయ్య, గ్రామ సిబ్బంది, మరియు పలు పార్టీల ప్రముఖులు పాల్గొన్నారు.

## వ్యాపారంలోనే కాకుండా సేవలోను ముందుంటాం

క్లాత్ మర్చెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గందూరి శంకర్పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గందూరి కృపాకర్
ప్రమాదవశాత్తు గాయపడిన బట్టల వ్యాపారినికి 37,500 రూ, ఆర్థిక సహాయం అందజేత

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి22) సూర్యాపేట:




తాము బట్టల వ్యాపారం లోనే కాదు సేవలోనూ ముందుంటామని మాలో ఎవరికైనా ఆపద వస్తే ఆదుకునేందుకు వెనుకాడమని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గందూరి శంకర్, పట్టణ అధ్యక్షులు గందూరి కృపాకర్ లు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన బట్టల వ్యాపారి సంగిశెట్టి ఉమా పట్టణంలోని ప్రధాన రహదారిపై కనకదుర్గ క్లాత్ స్టోర్స్ నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మెడకు గాయమై కోమాలోకి వెళ్ళింది. ఇటీవల ఆమె తేరుకొని బట్టల షాపు ను కోల్పోయి ఆర్థికంగా చితికిపోయి కొత్త బస్టాండ్ రహదారిపై పూల బండి నిర్వహిస్తుంది. దీంతో విషయం తెలుసుకున్న పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ గందూరి కృపాకర్ జిల్లా క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గందూరి శంకర్ గారికి విషయం తెలియజేయడంతో బట్టల వ్యాపారులంతా కలసి 37,500 రూపాయలను సేకరించారు. అట్టి ఆర్థిక సహాయాన్ని బుధవారం బాధితురాలు సంగిశెట్టి ఉమ కు అందజేసే మాట్లాడారు. బట్టల వ్యాపారం నిర్వహిస్తూ ప్రమాదానికి గురై ఆర్థికంగా నష్టపోయిన ఉమ కుటుంబాన్ని ఆదుకునేందుకు సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. క్లాత్ మర్చంట్స్ వ్యాపారులంతా వ్యాపార దృక్పథంతోనే కాకుండా సేవా దృక్పథంతో ఆలోచించి ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు శింగిరికొండ ప్రదీప్, అనంతుల రాజేశ్వర్, మొరిశెట్టి కోటేశ్వర్ రావు, ఎలగందుల సుదర్శన్, ఎలగందుల వెంకటేశ్వర్లు, తేలుకుంట్ల చంద్రశేఖర్, గుంటి మధుసూదన్ రావు, గంచి మహేందర్, పెండెం రామ్మూర్తి, దాసరి రమేష్, చెరుకు కరుణాకర్, పారెపల్లి సంధ్యారాణి, అరుణ తదితరులు ఉన్నారు

## కొండాపూర్ లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం....

పాల్గొన్న పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శేరిలింగంపల్లి ప్రతినిధి,జనవరి 22 (ప్రజాగొంతుక):



కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా జరిగిన అవగహన ర్యాలీ లో కొండాపూర్ ఆర్టిఏ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నవీన్ ,ఎంఈఓ వెంకటయ్య , మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజు , ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత పై అవగహన కలిగి ఉండాలని ,రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు చదువుకునే వయసులో రోడ్డు భద్రత అవగహన అంశాలు బోధిస్తే భవిష్యత్తులో తప్పనిసరిగా రోడ్డు భద్రత నిమాయలు పాటిస్తారని, ద్విచక్రవాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మీ కోసం మీ ఇంటి వద్ద మీ కుటుంబం ఎదురుచూస్తుంది అనే విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు.మద్యం తాగి వాహనాలు నడిపి మీ కుటుంబానికి నష్టం చేయవద్దు అని, మిమ్మల్ని చైతన్యం చేయడానికే ఈ రోడ్డు భద్రత మాసోత్సవం అవగహన ర్యాలీ నిర్వహించడం జరిగినది అని, డ్రైవింగ్ సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను పాటించి నిర్దేశించిన వేగం మించకుండా వాహనాలను నడపాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉట్ల కృష్ణ, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చాంద్ పాషా, ఉట్ల దశరథ్, శ్రీనివాస్ చౌదరి, తిరుపతి, నర్సింహ సాగర్, సత్యం గౌడ్, శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలో అధికారుల తీరును నిరసిస్తూ రాస్తారోకో

పేదలను గుర్తించడంలో అధికారులు విఫలం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ
ప్రజా గొంతుక జనవరి 22 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలం మాదారం గ్రామ పంచాయతీలో జరిగిన గ్రామసభలో తుతూ మంత్రంగా గ్రామ సభలు నిర్వహిస్తూ అధికార పార్టీ నాయకులు చూచించిన వారి పేర్లు అర్హులుగా గుర్తించడం ప్రజాపాలన కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ విమర్శించారు.అధికారులు నిజమైన అర్హులను పక్కన పెట్టి అధికార పార్టీ నాయకులు సూచించిన పేర్లు ప్రకడించడం సరైన పద్ధతి కాదని రాజకీయాలకు అతీతంగా అర్హులను ప్రకటించాలని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు ఉపాధి పనికి లింకు పెట్టడం లబ్దిదారుల సంఖ్య తగ్గించడమేనని,ఇందిరమ్మ కమిటీ ప్రజలు ఎన్నుకున్న కమిటీ కాదని,ఈ కమిటీని రద్దుచేసి గ్రామసభలో ప్రజలందరి సమక్షంలో కొత్త కమిటీని ఎంపికచేయాలనీ ప్రజలు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం దాటావేయడంతో గ్రామసభకు వచ్చిన ప్రజలు సిపిఎం పార్టీ నాయకత్వంలో రోడ్డుపై బైటయించి రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేసారు.ఈ కార్యక్రంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,నాయకులు ఊకంటి రవికుమార్,కురం ప్రభాకర్,వినోద్,సిద్దిని రమణ,మంగపతి, రాము,చిట్టెమ్మ,కందుకూరి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ హనుమాన్ నగర్ లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం : పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 22 (ప్రజాగొంతుక):





మాదాపూర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీలోని సమస్యలు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమాన్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కల్పించినందుకు ఎమ్మెల్యే గాంధీకి ధన్యవాదాలు తెలిపారు. కాలనీలో నిత్యం డ్రైనేజి పొంగి రోడ్లపై ప్రవహిస్తుందని ,పెరిగిన హొటల్స్ వలన డ్రైనేజి సమస్య తీవ్రమైనది అని డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరించాలని, సీసీ రోడ్లు వేయాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చాలని ఎమ్మెల్యే గాంధీని కోరారు. హనుమాన్ నగర్ కాలనీ లో నెలకొన్న డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, మ్యాన్ హోల్ నుండి మ్యాన్ హోల్ వరకు పూడిక తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులకు ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టి డ్రైనేజి ఔట్ లెట్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, డ్రైనేజి సమస్య కు శాశ్వత పరిష్కారం చూపుతామని, కాలనీ లో మంచి వాతావరణం కల్పిస్తామని, తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈ ఈ కెవిఎస్ రాజు డీఈ శ్రీదేవి, ఏఈ ప్రశాంత్ జలమండలి అధికారులు డిజిఎం శరత్ రెడ్డి ,మేనేజర్ యాదయ్య మరియు వర్క్ ఇన్స్పెక్టర్ చారి , టౌన్ ప్లానింగ్ చైన్మెన్ జావిద్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాజా, శ్రీనివాస్, హరికృష్ణ ,రవి, రాకేష్ మరియు హనుమాన్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కిరణ్ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ పహానిష్, జనరల్ సెక్రెటరీ భరత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసులు, ట్రెజరర్ అనురాధ, ఎక్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు, సతీష్ బాబు,రామ రావు, మోహన్ రాజు, పద్మాదేవి, విజయ నిర్మల నాయకులు, కార్యకర్తలు, మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదిని బొందల గడ్డల గా మార్చింది మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు కాదా

అవినీతి కాదు.అభివృద్ధి చేసి చూపిస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుస్మశాన వాటిక పనులను పరిశీలించిన పట్టణ కాంగ్రెస్ నాయకులు ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల బుధవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరి రోడ్డున నిర్మిస్తున్న స్మశాన వాటిక పరిశీలించినారు








పూదరి తిరుపతి తూముల నరేష్ అరుకాల హేమలత మాట్లాడుతూ ప్రేంసాగర్ రావు ప్రజల కోసం, అభివృద్ధి కోసం తపిస్తున్నాడు గోదావరిని బొందల గడ్డలా మార్చిన చరిత్ర దివాకర్ రావుది ఆయన తన రెండు కండ్లు తెరుచుకుని చూడాలి దక్షిణ భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా మహాప్రస్థానం కట్టిస్తుంటే ప్రజలు ఛీ కొట్టినా మాజీ ఎమ్మెల్యేకు బుద్ధి రాలేదు మంచిర్యాలను తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలిపేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని దానిని చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పిచ్చి పిచ్చి ఆరోపణలు చేస్తున్నాడని గతంలో ఎంతో మంది నాయకులు చేయలేని అభివృద్ధి పనులు ఇప్పుడు చేస్తున్నారని అన్నారు. ఇన్నేండ్లుగా మంచిర్యాలకు కనీసం శ్మశాన వాటిక లేకపోవడం సిగ్గుచేటన్నారు. దీంతో చాలా మంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ బాధలు అర్థం చేసుకున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు దక్షిణభారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా నాలుగు ఎకరాల్లో రూ. 11 కోట్లతో శ్మశాన వాటిక నిర్మిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా, పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారని అన్నారు. ఈ అభివృద్ధి చూసి ఓర్చుకోలేక ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేయడం ఏ మేరకు సమంజసమని దుయ్యబట్టారు. గోదావరిలో మట్టి దోచుకుపోతున్నారని ఆరోపణలు చేయడం విడ్డూరమన్నారు. గోదావరిలో తీసుకువచ్చిన మట్టి శ్మశాన వాటిక పనులకు ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఆ మట్టికి ఎంబీ రికార్డు చేయమని ఎమ్మెల్యే చెప్పిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఎమ్మెల్యేకు పేరు వస్తుందని ఓర్చుకోలేక పోతున్నారని దుయ్యబట్టారు. ఇసుక ఎక్కడకు వెళ్తోందని ప్రశ్నిస్తున్నారని దానికి రాయల్టీ కూడా కట్టామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేకు డబ్బుల గురించి కొదవ ఏం లేదన్నారు. ఆయన వ్యాపారాల్లో కోట్లు సంపాదించుకున్నారని అన్నారు. ప్రజలు ఛీ కొట్టినా ఆయనకు బుద్ధి రాలేదన్నారు. గత ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితం అయ్యారన్నారు. నువ్వు తలబద్దలు కొట్టుకున్నా ప్రజలు నీ మాట నమ్మరని దివాకర్ రావుకు స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ప్రేంసాగర్ రావు అభివృద్ధి కోసం ముందుకు సాగుతున్నాడన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు కాళ్లలో కట్టె అడ్డం పెట్టినట్టు ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఒక్క ఆసుపత్రి కట్టించావా...? ఒక్క మంచి స్కూల్ కట్టించావా..? కనీసం మంచిర్యాల శ్మశానవాటిక కూడా కట్టించలేని దౌర్భగ్యపాలన నిదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రేంసాగర్ రావు ఇంట్లో నిత్యం భోజనాలు పెడుతున్నారని, మీరు ఆరోపించిన డబ్బులు ఆ భోజనాలకు సంబంధించి విస్తరాల విలువ కాదన్నారు. ముల్కల్లలో ఇండస్ట్రీయల్ పార్క్ అవుతుంటే అక్కడ కొందరు తొత్తులను రెచ్చగొట్టి ఆపాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. చిల్లర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదు. అభివృద్ధి పనులకు అడ్డుపడితే ప్రజలంతా కలిసి నీ ఇంటి మీదకు దాడి చేసే రోజు వస్తుందని అన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి సూచనలు ఇస్తే స్వీకరిస్తామని అన్నారు. . మీకు కొబ్బరికాయల దివాకర్ రావు అని పేరుందని కొబ్బరి కాయలు కొట్టడం తప్ప ఎక్కడా సరైన పనులు చేయించలేదని ఎద్దేవా చేశారు. మంచిర్యాల నంబర్ వన్‌గా నిలపాలని ప్రేంసాగర్ రావు తపన పడుతున్నారని గుర్తు చేశారు. నీ హయాంలోనే పూర్తిగా గోదావరి బొందల గడ్డగా మారిందని దివాకర్ రావుపై దుయ్యబట్టారు. నిమిషానికి మూడు నుంచి నాలుగు ట్రాక్టర్ల ఇసుక వెళ్లేదని జనం ఇబ్బందులు పడ్డా కనీసం పట్టించుకోలేదన్నారు. శ్మశాన వాటిక పేరుతో డబ్బులు వసూలు చేసుకుని దగ్గర పెట్టుకున్నారని ప్రేంసాగర్ రావు హెచ్చరించిన తర్వాత డబ్బులు వాపస్ ఇచ్చిన విషయం వాస్తవమా..? కాదా..? అన్నారు. నిన్ను మంచిర్యాల నుంచి వెళ్లగొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవ వేడుకలలో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి

## భారత చరిత్రలోనే.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి ..... భారత రాజ్యాంగాన్ని అందించినటువంటి ఘనత అంబేద్కర్

తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రజా గోంతుక,ప్రతినిధి మహేశ్వరం




రిపబ్లిక్ డే..... జనవరి 26నే ఎందుకు భారత చరిత్రలో ఆ రోజుకు ఎందుకు అంతటి విశిష్టత రిపబ్లిక్ డే... స్వతంత్ర భారతావని మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ 1950 జనవరి 26న 21 పిరంగుల సెల్యూట్ స్వీకరించడంతోపాటు, భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారు. దాదాపు 20 ఏళ్ల బ్రిటిష్ ల పాలన అనంతరం 1947 ఆగస్టు 15న దేశానికి స్వతంత్రం వచ్చిన 1950వ దశకాలంలోనే భారత్కు సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి ఎందరో స్వరాజ్య పోరాటంలో సమిధులుగా మారారు. లోహార్ వేదికగా 1930లో పూర్ణ స్వరాజ్యం తీర్మానం జరిగింది 1947 ఆగస్టు 15న బ్రిటిష్ ల పాలనకు ముగింపు 1950 జనవరి 26న గణతంత్ర దేశంగా భారత్వ్యాపారం కోసం దేశానికి వచ్చి ఆంగ్లేయులు.... నాటి భారత వాణి లోని పరిస్థితులను తమకుతమకు అనుకూలంగా మలుచుకుని..... దేశంలోనే అనైక్యతను ఆసరాగా చేసుకుని అక్రమంగా పట్టు సాధించారు. అనేక రాజ్యాలు, సంస్థలుగా ఉన్న భారతవనిని. విభజించు పాలించు విధానం అవలంబించి.... అధికారం హస్త గతం చేసుకున్నారు దాదాపు రెండు శతాబ్దాలకు పైగా ఆంగ్లేయులు పాలనలో ఉన్న భారత మాతకు... సుదీర్ఘ పోరాటం తర్వాత 1947లో విముక్తి లభించింది దేశ స్వతంత్రం కోసం వేలాదిమంది ధన మాన ప్రాణ త్యాగాలు చేశారు. అహింస అనే ఆయుధంతో భారతీయులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చిన గాంధీ.... జాతీయ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించారు. అయితే 1947 ఆగస్టు 15న స్వతంత్రం వచ్చిన 1950 వ దశకంలోనే దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది.... స్వసంత్రం తర్వాత గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించింది. అదే రిపబ్లిక్ డే.....అయితే, దీని ప్రాముఖ్యత తెలియని జనానికి ఇదొక సాధారణ సెలవు రోజు, సరదాగా ఇంటిపట్టున ఉంటూ సినిమాలు, షికార్లు, షాపింగ్లతోనూ కాలక్షేపం చేస్తారు. కానీ దేశ స్వతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి, స్వరాజ్య యజ్ఞంలో సమిధులైన గొప్ప వ్యక్తులను ఈరోజు ఎంతోమంది స్మరిస్తున్నారు? దేశ స్వతంత్రం మీద నేటి యువతకి ఎంత అవగాహన ఉంది? అన్న అంశాలపై ఎవరైనా సర్వే నిర్వహిస్తే సిగ్గుతో తలదించుకునే విషయాలు బయటపడతాయి అసలు రిపబ్లిక్ డే ను జనవరి26నే ఎందుకు జరుపుకోవాలి? అనే ఈ ప్రశ్నకు సరైన సమాధానం చాలామందికి తెలియదు. మన భారతదేశానికి 1947 ఆగస్టున 15వ తేదీన స్వతంత్ర లభించింది..... అలాగే 1950 జనవరి 26 నుంచి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది..... కాబట్టి ఏటా అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. కానీ, దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. లోహార్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా పూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు నెహ్రూ సారాథ్యంలో రావి నది ఒడ్డున త్రివర్ణ పథకం ఎగురవేసి భారతీయుల స్వతంత్ర సంకల్పాన్ని బ్రిటిష్టర్లకు గట్టిగా వినిపించారు. అప్పటిదాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మికగా స్వతంత్రం వస్తే చాలు సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి దేశం సమంత రాజ్యాంగ మిగిలిపోయిన పర్వాలేదు అనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలివాన్ వాలాబాగ్ ఉద్దాంతం ఒక్కసారిగా కళ్ళు తెరిపించింది నాడు సుభాష్ చంద్రబోస్, జవహర్ లాల్ నెహ్రూ, లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్యం తీర్మాన ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆరోజునే స్వతంత్ర దినోత్సవంగా పరిగణించాలని కాంగ్రెస్ పార్టీ కూడా దేశ ప్రజలకు పిలుపునిచ్చింది. అంతటి చరిత్రకా ప్రాధాన్యం ఉన్న తేదీకి చిరస్థాయి కల్పించాలన్న సద్దుదేశంతో నవభారత నిర్మాతలు రాజ్యాంగ రచన 1949లో పూర్తయిన.... మరో రెండు నెలలు ఆగి 1950 జనవరి 26 నుంచి గణతంత్ర దినోత్సవం అమల్లోకి తెచ్చారు.. జనవరి 26 1950 నుంచి బ్రిటిష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం. 1935 రద్దయింది. ఆ రోజున భారత్ సర్వసత్త కా, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ అవతరించింది. స్వసంత్రం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించి నాటి దర్శనీకులు మేధావులు రాజ్యాంగ పరిషత్ ను ఏర్పాటు చేశారు దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ ను ఎన్నుకో గా, రాజ్యాంగ రచన ముసాయిదా కమిటీ చైర్మన్గా డాక్టర్ అంబేద్కర్ చైర్మన్ ను నియమించారు. రాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో అందించారు. అనేక సవరణల అనంతరం 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగం రచనకు పూర్తి ఖర్చు మొత్తం అక్షరాల 64 లక్షల రూపాయలు ఖర్చయింది. భారత రాజ్యాంగానికి 1935 భారత ప్రభుత్వం చట్టం మూలాధారం అయినప్పటికీ అందులోని అనేక అంశాలను ఇతర రాజ్యాంగాల నుంచి గ్రహించారు బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిన తర్వాత భారత పౌరులందరికీ ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి స్వతంత్ర పోరాట అంశాలను నెరవేర్చడానికి రాజ్యాంగ పరిషత్ ను ఏర్పాటు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారు. ఇది జనవరి 26 1950 నుంచి అమల్లోకి వచ్చింది ఆ రోజున భారత ప్రజలు సంపూర్ణ స్వేచ్ఛ మానవత్వం,లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తిస్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేల గణతంత్ర పేరెడ్ కు పోటీగా అదే రోజున సాగు చట్టాలకు వ్యతిరేకంగా భారీ ఎత్తున రైతుల పేరాడు నిర్వహించడం గమనహార్ధం ప్రజలు పోరాడి సాధించిన ఈ గణతంత్రం దినోత్సవం లో రైతులు కార్మికులు లేకుంటే కండపుష్టి వచ్చేది కాదని, ఆరోజు స్వసంత్రం తెచ్చింది రైతులే..... ఈ 76 ఏళ్ల స్వతంత్ర భారతం మొక్క మనుగడను కాపాడుతుందని రైతులే అని ప్రజాస్వామ్యవాదులు అంటున్నారు. ఇక తొలి రోజు గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారత రాష్ట్రపతిగా ఉన్నారు రాజ్యాంగం అమలై నా తర్వాత ఆయన పాత పార్లమెంట్ దర్బార్ హాల్లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు ఢిల్లీలో కర్తవ్యా ఫత్ వరకు ఐదు మైళ్ళు పొడవునా సాగిన పరేడ్ తర్వాత ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగరవేశారు. విదేశీ పాలన పూర్తిగా అంతరించి. అధికారాన్ని అప్పగించిన గుర్తులే రిపబ్లిక్ డే! స్వతంత్ర దేశంగా పురుడుపోసుకున్న ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది. మీ చిక్కిరి శ్రీకాంత్

# సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపోహాలు పడొద్దు...

సంక్షేమం నిరంతర ప్రక్రియ... డిప్యూటీ తాసిల్దార్ వి.నవతా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు
ప్రజా గొంతుక, ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో భాగంగా... డిప్యూటీ తాసిల్దార్ వి నవతా తో పాటు ఏఈఓ నాగారం కస్టర్ ఇంచార్జ్ శ్రీవిద్య, ఆర్ఐ పావని ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. డిప్యూటీ తాసిల్దార్ వి నవతా మాట్లాడుతూ... నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను ప్రభుత్వం అందించి..... అర్హులను గుర్తించేందుకు వార్ సభలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని సంక్షేమ అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాల కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ వారు సభను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారుఈ యొక్క కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, కావలి దశరథ, బండారి లింగం ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ కుండే.నరసింహ, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ లతీఫ్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ పల్నాటి యాదయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ ఐక్యవేదిక సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్నాటి నరేష్, మాజీ వార్డు సభ్యులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు... పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇల్లు ఎంతమందికి ఇప్పుడు సాంక్షన్ అయి ఉన్నాయో అందరికీ వచ్చే విధంగా ఉండాలని అదేవిధంగా అర్హులను గుర్తించి నిరుపేదలకు లబ్ధి చేరేవిధంగా ఉండాలని తెలియజేశారు. మహేశ్వరం మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి దశరథ మాట్లాడుతూ.... అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తాను ఎవరైతే అప్లికేషన్స్ పెట్టుకున్నారో వాళ్ల పేర్లు లిస్ట్ లలో రాకపోతే మాత్రం మీరు ఇప్పుడు అప్లై చేయండి తప్పకుండా అందరికీ వచ్చే విధంగా చేస్తాను అప్లై చేసిన వెంటనే పంచాయతీ కార్యదర్శి ఎస్ జానయ్య కి ఇచ్చినట్లయితే అవన్నీ కూడా పరిచయంలో తీసుకొని ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, వీటికి అప్లై చేసుకున్నట్లయితే అర్హులైన ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా చేస్తానని... మాజీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కావాలి దశరథ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ జానయ్య, గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

# అన్ని పథకాలకు అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక

శంషాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కొలన్ సుష్మా మహేందర్ రెడ్డి
అర్హులందరికీ సంక్షేమ పథకాలుసీనియర్ నాయకులు తోకల మురళీకృష్ణ
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో




శంషాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డులో కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కొలన్ సుష్మా మహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఎనిమిదో వార్డు ఆఫీసర్ జ్యోతి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం తమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన పథకాలు పారదర్శకంగా మరియు నిబద్ధతతో అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రుణ మాఫీ, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మరియు ?500కు గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు ఇప్పటికే అమలులో ఉన్నాయని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి పథకాలు ఈ నెలలోపే అర్హులందరికీ అందజేస్తామంటూ హామీ ఇచ్చారు. అదనంగా, అన్నారెడ్డి చెరువు నుండి సుఖ్యా తండా వరకు మట్టి రోడ్డుపనులు మంజూరు చేస్తామని ప్రకటించారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోకల మురళీ కృష్ణ మాట్లాడుతూ, ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. పథకాలకు అర్హత కలిగిన కొత్తవారు కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, గ్రామ పెద్దలు, యువనాయకులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభలు

అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతాయి కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభలలో భాగంగా ఈ రోజు మదనపల్లి, సుల్తాన్ పల్లి, రామంజపూర్ గ్రామాలలో సమావేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.అయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతుబంధు, ఆసరా పింఛన్లు వంటి సంక్షేమ పథకాలను అందించేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయడమే తమ లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు,మండల ఉపాధ్యక్షులు కోటేష్ గౌడ్,ఎంపీటీసీ,తొంట అశోక్ సీనియర్ నాయకులు: నర్సింహా ముదిరాజ్, సలీం, రఫీక్, సంజు, రాకేష్, జగదీష్ యాదవ్, జగన్, సిద్ధు, శివ, వినోద్, సందీప్,మండల అధికారులు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సభ్యులు,ఈ గ్రామసభలు ప్రజల సమస్యల పరిష్కారానికి ముందడుగుగా నిలిచి, ప్రజా పాలనలో నేరుగా ప్రజలతో మమేకమయ్యే అవకాశం కల్పిస్తున్నాయని వారు అభిప్రాయపడ్డారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్ డిమాండ్ ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో

కేశంపేట: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సింగిల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని లింగం ధన గ్రామంలో ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2023-2024 సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో పనిచేసిన వారికే "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకం కింద రూ. 12,000 అందజేస్తామని ప్రకటించడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు అధికారులు పట్టించుకోవడం లేదని, గ్రామ సభల ద్వారా కూడా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆయన విమర్శించారు.ఎన్నికల ముందు హామీల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని మధుసూదన్ గౌడ్ డిమాండ్ చేశారు.





## మియాపూర్ లో డ్రైనేజీ సమస్యను పరిశీలించినకార్పొరేటర్ ఉప్పలపాటిశ్రీకాంత్

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 22 (ప్రజాగొంతుక):

మియాపూర్ డివిజన్ లోని సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తానని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని బీకే ఎన్క్లేవ్ కాలనీలో తలెత్తిన డ్రైనేజీ సమస్యను కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు.ఈ సంధర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కాలనీలో తలెత్తిన డ్రైనేజీ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడతానని అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తిలలో డ్రైనేజీ మంజీరా మంచినీటి కొరత వంటి తదితర సమస్యలపై అప్రమత్తంగా ఉంటామని, ప్రతికాలనీలలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ద్యేయంగా ముందుకు సాగుతున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీకే ఎన్క్లేవ్ కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కాలనీ వాసులు ప్రతాప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, లింగమూర్తి రాజు, స్వామి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25న విద్యుత్ వినియోగదారుల సదస్సు (ప్రత్యేక కోర్టు) కందుకూరు:గోపాల కృష్ణ(డీఈ)

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్

కందుకూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 25న విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నారు.ఈ మేరకు గోపాల కృష్ణ(డీఈ) బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ నెల 25వ తేది, శనివారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ వినియోగదారుల సదస్సు (ప్రత్యేక కోర్టు) కందుకూరు డివిజన్ (33 కెవి విద్యుత్ ఉపకేంద్రం, కందుకూరు) ఆవరణలో నిర్వహించబడుతుంది.ఈ సమావేశంలో కందుకూరు,మహేశ్వరం, బాలాపూర్,పహాడిషరీఫ్,అమనగల్,కడ్తాల్,తలకొండపల్లి,మాడ్గుల ప్రాంతాలకు సంబంధించిన వినియోగదారులు పాల్గొనవచ్చు.ఈ సమావేశంలో వినియోగదారులు తమ సమస్యలను ప్రస్తావించవచ్చు:

1.విద్యుత్ సరఫరాలో తరచు అంతరాయాలు2.విద్యుత్ హెచ్చు-తగ్గు సమస్యలు3.మీటర్ సంబంధిత సమస్యలు4.కొత్త సర్వీసుల ఆమోదానికి జాప్యం లేదా నిరాకరణ5.పేరు బదిలీ,క్యాటగిరి మార్పు6.విద్యుత్ సరఫరా పునరుద్దరణ7.ట్రాన్స్ఫార్మర్ల మార్పిడి8.బకాయిల చెల్లింపులు9.విద్యుత్ చట్టం,రెగ్యులేటరీ కమిషన్ ఆదేశాల మేరకు ఇతర సమస్యలు.

ఈ సందర్భంగా మీ సమస్యలు పరిష్కరించబడతాయి.కావున వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని ఆహ్వానిస్తున్నాం.గోపాల కృష్ణడిప్యూటీ ఇంజనీర్ (డీఈ),కందుకూరు




## చెన్నారం పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలం చెన్నారం గ్రామ పంచాయతీల్లో విధులు సరిగా నిర్వర్తించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ గ్రామంలో చేపట్టిన సభకు గైర్హాజరావడం, ఇతర అంశాల్లోనూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే కారణంతో బుధవారం పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేశారు.



## భూమి లేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేయాలి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ప్రకటించిన భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపికలో ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉండి 20 రోజుల పని చేసిన వారికే అనే నియమాన్ని తొలగించి జాబ్ కార్డు ఉండి కుటుంబ జీవనోపాధి కోసం నల్లగొండ హైదరాబాద్ లలో ఉన్న వారికి కూడా ఆత్మీయ భరోసా పథకం అందజేయాలని బుధవారం కొప్పోలు బీజేపీ శాఖ తరుపున గుర్రంపోడు మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు,కొప్పోలు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పద్మ, సెక్రటరీ గుండగొని సతీష్ లకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మామిడి వినోద్,యువ మోర్చా మండల అధ్యక్షుడు తూటిపల్లి రామకృష్ణ,బొంగరాల ప్రశాంత్, తేలుకుంట్ల రవికుమార్,పోలోజు సతీష్ చారి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ గువ్వల బాలరాజు మళ్లి గెలిస్తే అచ్చంపేటను అమ్ముకునే వాడు

మైలారం మైనింగ్ కు ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఎలాంటి సంబంధం లేదు.
యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గత 10 సంవత్సరాల పాలన లో అచ్చంపేట ప్రాంతంలో ఉన్నా వనరులను మొత్తం దోచుకున్నాడని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ అన్నారు.బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అచ్చంపేట నియోజవర్గంలో మూడో సారి గెలిస్తే అచ్చంపేట ప్రాంతాన్ని బహుళ జాతి కంపెనీలకు అమ్ముకునే వాడు అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ అన్నారు. అచ్చంపేట నియోజక వర్గంలో ఉన్న ప్రతి గుడి దగ్గర,అడవులలో,గుప్త నిధులతో తొవ్వుకున్నాడని జరిగిందన్నారు. నల్లమల్లలో ఉన్న యురేనియం తవ్వకాలకు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సహకరించారు. బహుళ కంపెనీలకు అనుకూలంగా సంతకం చేసి లెటర్స్ ఇచ్చారని అని అన్నారు. బల్మూర్ మండలంలోని మైలారం గ్రామంలో జరుగుతున్న మైనింగ్ కు కూడా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సహకారంతోనే అనుమతులు మంజూరు అయ్యాయని ఆయన గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఏమి తెలియని అమాయిడిలా నటిస్తున్నాడని అయన అన్నారు.మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నటనకు ఆస్కార్ అవార్డులు ఇవ్వాలని ఎద్దేవా చేశారు.మైలారం మైనింగ్ కు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి ఎలాంటి సంబంధం లేదు అని ఆయన అన్నారు. ఈ ప్రాంత వాసిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారని జీర్ణించుకోలేని కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వాటిని మానుకోవాలి అని ఆయన అన్నారు.

## చర్ల పోలీస్ స్టేషన్ లో అదనపు ఎస్ఐగా కేశవ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పోలీస్ స్టేషన్ లో అదనపు ఎస్సైగా కేశవ్ బాధ్యతలు చేపట్టారు.ఇంతకాలం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో అదనపు ఎస్ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించిన కేశవ్ బదిలీపై వచ్చి చర్ల పోలీస్ స్టేషన్లో లో జాయిన్ అయ్యారు.అనంతరం చర్ల సీఐ రాజువర్మని మర్యాద పూర్వకంగా కలిశారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్లలో శాంతి భద్రతల కోసం తనవంతు బాధ్యతలు నిర్వహిస్తానని, అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## ప్రతిభ పోటీల్లో తేగడ హైస్కూలు కు నాలుగు బహుమతులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
అభినందించిన ఎంఈఓ హెచ్ఎం పరిటాల వెంకటరమణ




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గర్ల్స్ హైస్కూలు లో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవము పురస్కరించుకొని నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ప్రతిభా పోటీలలో తేగడ హైస్కూలు విద్యార్థులు వివిధ విభాగాలలో నాలుగు బహుమతులు సాధించి శభాష్ అనిపించుకొన్నారు .డ్రాయింగ్ సీనియర్స్ లో హర్షవర్ధన్ ద్వితీయ ,వక్తృత్వ పోటీలు ఇంగ్లీషు మీడియం సీనియర్స్ లో జహీరున్నీసా తృతీయ ,జూనియర్స్ లో అక్షిత తృతీయ ,వ్యాసరచన సీనియర్స్ లో ఖైరున్నిషా తృతీయ బహుమతులు సాధించారు .ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులను మండల విద్యాధికారి ,పాటశాల హెచ్ఎం పరిటాల వెంకట రమణ ,ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు టి . జ్యోతి ఉపాధ్యాయ బృందం అభినందించారు .

## నలపరాజు సహదేవ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

నారాయణపురం మండలం సర్వేల్ గ్రామం బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ తండ్రి నలపరాజు సహదేవ ఇటీవల మరణించిన నేపథ్యంలో, సర్వేల్ గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి చిత్ర పటానికి పులమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లు గీత కార్పొరేషన్ మాజీ చెర్మెన్ పల్లె రవి కుమార్,ఎస్టి కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ రామచంద్ర నాయక్,ప్రముఖ వ్యాపార వేత్త కట్టెల బాలకృష్ణ, సర్పంచుల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, సర్వేల్ మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి బిఆర్ఎస్ పార్టీ నాయకులు నలపరాజు స్వామి నలపరాజు నర్సింహ వీరామల్ల జంగయ్య గౌడ్,యువజన నాయకులు రామోజీ హరి కుమార్ నలపరాజు వెంకటయ్య కట్టెల మల్లేష్ కట్టెల సత్తయ్య వీరమల్లా నవీన్ చిలకరాజు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల ప్రజలకు అండగా బీజేపీ చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్

ప్రజాగొంతుక: జనవరి 22 :చెన్నూరు

అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచి, పదవులు లేనప్పటికీ ప్రజా సమస్యలపై పోరాడతామని బీజేపీ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ అన్నారు. బుధవారం రోజున జైపూర్ మండలం నర్వ గ్రామంలో బీజేపీ పార్టీ జైపూర్ మండలాధ్యక్షుడు దూట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుప్పట్ల పంపిణీలో పాల్గొని గ్రామంలోని వృద్ధులందరికీ దుప్పట్లు పంపిణీ చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, రెండు వేల పదహారుగా పెంక్షన్లను నాలుగు వేలకు పెంచుతామని ఎన్నికల వేళ హామీ ఇచ్చి అట్టి హామీని గాలికి వదలడమే కాకుండా ఇస్తున్న రెండు వేల పదహారు రూపాయల పెంక్షన్లు సైతం ఆలస్యం చేస్తున్నారని, ఇకనైనా వృద్ధుల పట్ల ప్రభుత్వ తీరు మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ పార్టీనే అధికారంలోకి వస్తుందని, అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటామని అశోక్ పేర్కొన్నారు.



# ఆటపాటలతో విద్యాబోధన

**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**



విద్యార్థులకు ఆటపాటలతో విద్యాబోధన చేస్తూ, తరగతి గది అభ్యాసన సామర్థ్యాలను సాధిస్తున్న ఉపాధ్యాయుల కృషిని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు అభినందించారు. బుధవారం ఆయన నరసాపురం కాంప్లెక్స్ పరిధిలోని బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలను రిసోర్స్ పర్సన్ జి. దుర్గారావు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాలలో నిర్వహిస్తున్న అన్ని రకాల అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో కనీస అభ్యసన సామర్థ్యం సాధించటానికి తీసుకోవాల్సిన అత్యున్నతమైన సలహాలను ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఎఫ్ ఎల్ ఎన్ డైరీ ఎండీఎం లైబ్రరీ తదితర రికార్డులను పరిశీలించి, ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులతో మమేకమై వారి అభ్యసన సామర్థ్యాలను తెలుసుకొని, భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు మార్గదర్శకాలను సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిశ్చల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో అందరం ఒకటే అందులో మేము.. భాగమే.. అన్న ఆత్మవిశ్వాసంతో, ప్రత్యేక శ్రద్ధతో, ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు గుణాత్మక విద్యా బోధన చేయటానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. పాఠశాల ప్రాంగణం మొత్తం ఎంతో చక్కని పచ్చదనం, పరిశుభ్రంగా బోధనకు అనువైన పరిస్థితులను పరిస్థితులను ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులను బెక్కంటి శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిశ్చల్ కుమార్, ఉపాధ్యాయులు రమేష్, వంశి మోహన్ మహిళా ఉపాధ్యాయురాలు సరోజిని, ఆయా తిరుపతమ్మ పాల్గొన్నారు.



## గ్రామ సమస్యలపై నాయకులతో చర్చించిన పిలుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుకు న్యూస్,జనవరి 22:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామ సమస్యలపై టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి మరియు మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తో చర్చించిన పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ , పెద్దపులి సతీష్ , దినేష్ రెడ్డి , బాసంపల్లి నర్సింలు , ముస్కురి కన్నయ్య అదేవిధంగా రానున్న రోజులలో ఉన్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు కొనసాగాలని వారు చెప్పిన సూచనలను వినడం జరిగింది.

## మధురనగర్‌లో ప్రజా పాలన వార్డ్ సభ నిర్వహణ

ముఖ్య అతిథి: మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ సుష్మా మహేందర్ రెడ్డి
ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో




శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డ్ మధురనగర్‌లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన వార్డ్ సభ" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపాలిటీ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇల్లు లాంటి సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఈ కార్యక్రమాల ద్వారా లభించే అవకాశాలను వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు కవిత ప్రసాద్, పవన్ గౌడ్, నర్సింహా గౌడ్, జెల్లపల్లి శ్రీనివాస్, శ్రీశైలం, అశోక్ గౌడ్, రామావత్ శర్మ తదితరులు పాల్గొన్నారు. వార్డ్ సభకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు.

## ఎం జె ఎఫ్ కోదాడ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

ఎం జె ఎఫ్ బలోపేతానికి కృషి చేస్తామంటున్న నూతన కమిటీ
ఏబిసిడి వర్గీకరణగా ధ్యేయంగా... పనిచేయాలంటున్న మాదిగ జర్నలిస్టులు
ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్





కోదాడ పట్టణంలో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు అధ్యక్షతన ఎం జె ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ధ్యేయంగా......ఫిబ్రవరి 7వ తారీకు జరిగే లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ.. కోదాడ నియోజకవర్గ ఎం జె ఎఫ్ నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో కోదాడ నియోజకవర్గ అధ్యక్షునిగా చెరుకుపల్లి శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శిగా తమలపాకు లక్ష్మీనారాయణ. ఉపాధ్యక్షులుగా చీమ చంద్రశేఖర్,మాతంగి సురేష్ కోశాధికారిగా మందుల రాంబాబు,సహాయ కార్యదర్శిగా,కుడుముల శివ,ఎంజెఎఫ్ కోదాడ ప్రచార కమిటీ అధ్యక్షుడిగా ఏపూరి సునీల్ రత్నాకర్,ఉపాధ్యక్షులుగా కలకొండ బుచ్చి రాములు కార్యదర్శిగా నేలమర్రి శ్రీకాంత్ గౌరవ సలహాదారులుగా బంక వెంకటరత్నం ,తోళ్ల గురునాథం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి రాష్ట్ర నాయకులు పడిశాల రఘు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం నూతన కమిటీని పూలమాలలతో.. శాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళూరు చరణ్ , సృజన్, సన్నీ డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేల గొంతుల ప్రదర్శన విజయవంతం చేయాలి

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కలకోట్ల యాకుబ్ మాదిగ
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేర ఫిబ్రవరి 7న జరుగు లక్ష డప్పులు వేల గొంతు గల ప్రదర్శనకు కిలో వరంగల్ పెద్ద ఊరుసు గ్రామంలో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట రాజు ఆధ్వర్యంలో ప్రచారం మాదిగ చేయడం ఈ కార్యక్రమంలో గ్రామ కుల పెద్దలు పాల్గొనడం జరిగింది. మంద బాబురావు మాదిగ,పోలేపాక జనార్ధన్ మాదిగ,మైదాం సుదర్శన్ మాదిగ,కలకోట్ల యాకూబ్ మాదిగ గద్దల కుమార్ మాదిగ,కలకోట్ల కోరనేయులు మాదిగ,పోలేపాక ఎల్లయ్య మాదిగ,ఈదుల బిక్షపతి మాదిగ,మంద మల్లికార్జున్ మాదిగ,గబ్బెట బొందలు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## జవహార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ తప్పిపోయిన యువతి కేసు నమోదు

ప్రజాగొంతుక న్యూస్ జనవరి 22, జవహర్ నగర్ ప్రతినిధి.



జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ తప్పిపోయిన కేసు నమోదు జరిగింది. పోలీసుల వివరాలు ప్రకారం...కందగట్ల భాగ్య భర్త కందగట్ల నారాయణ, వయసు 63 సంవత్సరాలు, నివాస స్థలం యాప్రాల్, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటుంది. తేదీ 06.01 2025 రోజున మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో భాగ్య ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లిపోయిందని, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గతంలో తను అక్కడక్కడ చిన్న చిన్న అప్పులు చేసి ఇంట్లో చెప్పకుండా వెళ్లిపోయిందని, మరల ఒక వారం తర్వాత తిరిగి ఇంటికి వచ్చేదని. అయితే తేదీ 06.01.2025 నాడు బయటికి వెళ్లిన భాగ్య తిరిగి రాకపోయేసరికి భాగ్య కుమారుడైన కందగట్ల చందు ఫిర్యాదు మేరకు తప్పిపోయిన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.



## ప్రజా పాలనలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు.....

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, పడమటి కేశవాపూర్, లింగంపల్లి, కొన్నే, పోచన్నపేట, బచ్చన్నపేట గ్రామాల్లో ప్రజా ప్రభుత్వం గ్రామ సభలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పాల్గొని అనంతరం మాట్లాడుతూ.. గ్రామ సభలలో లబ్ధిదారులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. అర్హుల ప్రతి ఒక్కరికి పథకాలు అమలు అవుతాయని బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని తెలియజేశారు. బిఆర్ఎస్ నాయకులు ఉనికి కోల్పోతున్నామని అందుకే గందరగోళం సృష్టిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కాబోతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం అని, పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ , జంగిటి విద్యనాథ్, మండల మహిళా అధ్యక్షురాలు అర్రాజ్ భాగ్యలక్ష్మి, ఆముదాల మల్లారెడ్డి, గిద్దల రమేష్, కోడూరి మహాత్మ చారి, అంబాల ఆగయ్య గౌడ్, హరికృష్ణ, అల్వాల ఎల్లయ్య, అక్కిరెడ్డి శ్రీధర్ ,రామిని మదన్మోహన్, నల్ల మహేందర్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## భూనిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 25 న కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా

**ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్**

త్రిబుల్ ఆర్ భూనిర్వాసితుల ఐక్యవేదిక సమక్షంలో, అన్ని అఖిలపక్ష రాజకీయ నాయకుల సహకారంతో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద తేదీ 25.01.25 రోజున ఉదయం 10 గంటలకులి ఉత్తర భాగాన అశాస్త్రీయంగా చేయబడిన అక్కరలేని త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ని 28 కిలోమీటర్ల నుంచి 40 కిలోమీటర్లకు మార్చాలని తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ, మెదక్ జిల్లాల భూమి/ప్లాట్ నిర్వాసిత రైతులందరూ తమతమ కుటుంబ సభ్యులతో పాటు, రైతు శ్రేయోభిలాషులు అందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున హాజరుకావాలని ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి , బూరుగు కృష్ణారెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, రైతు నాయకులు దబ్బేటి రాములు గౌడ్, జాల వెంకటేష్ యాదవ్,జాల శ్రీశైలం యాదవ్, బోరం ప్రకాష్ రెడ్డి,సంద గల మల్లేష్ గౌడ్, వల్లూరి భోగయ్య, నాగవెల్లి దశరథ గౌడ్ మనవి చేశారు.

## బిఆర్ఎస్ నేతలపై కేసులు ఎత్తివేయాలి.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 22:**

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన గ్రామ సభలో వృట్ల గ్రామంలో ఎమ్మెల్యే ఫోటో లేదంటూ ఫ్లెక్సీ చించేసిన ఘటనలో బిఆర్ఎస్ నేతలపై కేసు నమోదు చేయగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నేతలపై పెట్టిన కేసులను ఉపసంహరించాలంటూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

# రెండు ఇండ్లు కూడా కట్టని చరిత్ర బిఆర్ఎస్ పార్టీ ది.......



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీల చెప్పిన విధంగా ఆరు పథకాలను అమలు చేసి ఇది ప్రజాపాలన ప్రజా ప్రభుత్వమని నిరూపించుకుందని పోచన్నపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కిరెడ్డి శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచన్నపేట గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో బిఆర్ఎస్ నాయకులు అతి ఉత్సాహం చూపెడుతూ గందరగోళం సృష్టించాలని చూస్తున్నారని, వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరని అన్నారు. గత పది ఏళ్లలో అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని, గ్రామంలో ఒక్క ఇంటిని కూడా నిర్మించలేకపోయారని ,వారికి పథకాల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. 26వ తారీకు తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించే నలుగు పథకాలు ప్రతి పేదవారికి చేరుతాయని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసంతో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏదో జిమ్మిక్కులు చేద్దామని అనుకున్న వారిని రానున్న ఎన్నికల్లో వారిని ప్రజలు ఓడగొట్టి బిఆర్ఎస్ పార్టీ నీ భూస్థాపితం చేస్తారని తెలియజేశారు.ఈ సందర్భంగా రామిని మదన్ మోహన్ ,నల్ల మహేందర్ ,నర్మెట బాలరాజు, శ్రీపతి అనిల్ ,కోక్కలకొండ బాబు, సద్ది నర్సిరెడ్డి నర్సింగ ఎల్లేష్ , మేకల ఉపేందర్, రెడ్డి ,కంసాని తిరువల్ రేణిగుంట, సత్యనారాయణ, రేణిగుంట గణేష్, శ్రీపతి నర్సమ్మ, కోక్కలకొండ లింగం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవ్వడం తధ్యం...

## కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి విద్యనాథ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలలో ఆదరణ చూడలేక బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని,ఖబర్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు.బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదు అన్నారు.పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేకపోయారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 2లక్షల రుణమాపి చేసి రైతును రాజును చేసిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, జీరో కరంట్ బిల్లు లు, 500లకే గ్యాస్ ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు ఇచ్చిందన్నారు. ఇప్పుడు అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం, ఇందిరమ్మా ఇండ్లు ఇస్తున్నాం, ఇది నిరంతర ప్రక్రియ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రులు తెలియజేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు వచ్చే స్థానిక ఎన్నికలలో ఓడిపోతామని లేనిపోని అబద్ధపు మాటలు మాట్లాడుతూ గ్రామ సభలలో గందరగోళం చేస్తున్నారు. మీరు ఎన్ని మాట్లాడిన ఎన్ని చేసిన టిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మరని స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుందని తెలియజేశారు.మా నాయకుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి గారి నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారని చెప్పారు . మా నాయకుడు ప్రతాప్ రెడ్డి గారు నిరంతరం ప్రజలకు అందుబాటులో వుండుకుంటూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు అని తెలిపారు.

# ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## ఆకట్టుకున్న బేడ బుడగ జంగాల కళాకారుల వేషధారణ



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రము లో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 07వ తారీఖున జరగబోయే వేయి గొంతుక లు లక్ష డప్పులు కార్యక్రమం విజయవంతం చేయాలని బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మరియు బేడ బుడగ జంగాల కళాకారులు వారు వేషధారణ వేసుకుని దండోరా వేయడం జరిగింది. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7 వ తేదీన జరగబోయే వేయి గొంతుకలు లక్ష డప్పులు కార్యక్రమం లో ప్రతి ఒక మాదిగ బిడ్డ సంకనా డప్పు వేసుకొని హైదరాబాద్ కు తరలిరావాలని మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఓడుదుడుకులు ఎదుర్కొని అంతిమ లక్ష్యాన్ని నెరవేర్చారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిగా వర్గీకరణ చేసేది తెలంగాణ రాష్ట్రంలోనే అని నిండు శాసనసభలో ఇచ్చిన మాట ని లుపుకోవాలని లేనియెడల మాదిగల అగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై దండరా వెయ్యక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు అలవాల నర్సింగరావు మాదిగ, తుడుం రాజ్ కుమార్,లో బేడ బుడగల జంగాల మండల అధ్యక్షుడు సిరిపాటి రామదాసు, సిరిపాటి అరుణ్, మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా కార్యవర్గ సభ్యులు అల్వాల రాజు ,అల్వల అనిల్ కుమార్ అల్వాల ఎల్లయ్య, అజయ్, విజయ్, కర్రె శ్రీనివాస్, అలవాల సిద్ధులు, అల్వాల స్వామి, కర్రె నవీన్, మావల్ల పెల్లి బాలరాజు, అల్వాల ఉదయ్,కర్ర నరసయ్య,పరశురాం తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలి

## బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి పీరోజ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని పోచన్నపేట గ్రామంలో జరిగిన గ్రామసభలో పాల్గొని మాట్లాడుతూ, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసిన వారికే “ఇందిరమ్మ ఆత్మీయ భరోసా” పథకం కింద రూ. 12,000 అందజేస్తామని ప్రకటించడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు అధికారులు పట్టించుకోవడం లేదని, గ్రామ సభల ద్వారా కూడా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆయన విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల కు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు చెప్పడం తప్ప ఎవరికీ ఇండ్లు వచ్చాయో చెప్పలేకపోతున్నారని అన్నారు.ఎన్నికల ముందు హామీల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి, గుడా సిద్ధారెడ్డి ,జూకంటి కిష్టయ్య, నరసింహులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.